RNI NO. TELTEL/2022/83470

●manasakshi.in

# మనసాక్షి

మీకోసం

తెలుగు దినపత్రిక

ఎడిటర్: మల్లె నాగిరెడ్డి



ఛత్తీస్‌ఘఢ్‌లో కొనసాగుతున్న ఎన్‌కౌంటర్



చేప ప్రసాదం పంపిణీకి

సర్వం సిద్ధం ..

నల్గొండ | హైదరాబాద్ | సంపుటి : 3. సంచిక :267 | ఆదివారం 08 జూన్ 2025 | పేజీలు 8 | వెల: రూ. 1.00 | epaper.manasakshi.in

## మేడిగడ్డ నుంచి ఐదేళ్లలో ఎత్తిపోసింది

# 162 టీఎంసీలే

**హైదరాబాద్:,మనసాక్షి:** కాళేశ్వరం ఎత్తిపోతల్లోని మేడిగడ్డ బ్యారేజీ నుంచి ఐదేళ్లలో ఎత్తిపోసిన నీళ్లు 162 టీఎంసీలు. వరదలు వచ్చిన సమయంలో వీటిలో సముద్రంలోకి వదిలింది 63 టీఎంసీలు. మిగిలిన 99 టీఎంసీలతో 22 లక్షల ఎకరాలకు నీళ్లు ఎట్లా ఇచ్చారో చెప్పాలి' అని నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి భారాస నేత హరీశ్‌రావును ప్రశ్నించారు. కాళేశ్వరంపై హరీశ్ అవాస్తవ ప్రచారం చేశారంటూ మండిపడ్డారు. భారాస చేసిన ప్రచారానికి అంశాల వారీగా సమాధానం ఇస్తూ శనివారం ప్రకటన విడుదల చేశారు. "కాళేశ్వరం ప్రాజెక్టుకు మేడిగడ్డ గుండెకాయ అని చెప్పింది మీరే. ఆ బ్యారేజీ నుంచి ఎత్తిపోసిన నీటినే కాళేశ్వరం నీటిగా పరిగణనలోకి తీసుకోవాల్సి ఉంటుంది. 2019లో ఆ బ్యారేజీ నిర్మాణం పూర్తయితే.. అక్కడి నుంచి 2019-20లో 61 టీఎంసీలు, 2020-21లో 31.82, 2021-22లో 33, 2022-23లో 25.97, 2023-24లో 8.93 టీఎంసీలు కలిపి 162 టీఎంసీలు ఎత్తిపోశారు. వరదలతో దిగువకు వదిలిన 63 టీఎంసీలు పోనూ మిగులు నీటితో 22 లక్షల ఎకరాలకు ఎట్లా నీరిచ్చినట్లు? మరోవైపు 2022లో సిరిపురం (అన్నారం) పంప్‌హౌస్, కన్నెపల్లి (మేడిగడ్డ) పంప్‌హౌస్ గోడ కూలి.. మోటార్లన్నీ దెబ్బతిన్నాయి. 2023 అక్టోబరు 21న మేడిగడ్డ బ్యారేజీ కుంగింది. మూడు బ్యారేజీలను నీళ్ల మళ్లింపునకు కాకుండా నిధుల మళ్లింపునకు నిర్మించారు. 1975లో రాతితో నిర్మించిన ఫరక్కా బ్యారేజీ ఇప్పటికీ చెక్కు చెదరలేదు. కాంగ్రెస్‌కు పేరు వస్తుందని..తుమ్మిడిహెట్టి వద్ద బ్యారేజీని కడతామని మహారాష్ట్రతో ఒప్పందం చేసుకొని ఏనుగులతో ర్యాలీలు తీయలేదా? కాంగ్రెస్‌కు పేరు వస్తుందని, భారాసకు



'కాళేశ్వరం ఎత్తిపోతల్లోని మేడిగడ్డ బ్యారేజీ నుంచి ఐదేళ్లలో ఎత్తిపోసిన నీళ్లు 162 టీఎంసీలు. వరదలు వచ్చిన సమయంలో వీటిలో సముద్రంలోకి వదిలింది 63 టీఎంసీలు.

**22 లక్షల ఎకరాలకు నీరు ఎట్లా ఇచ్చారో చెప్పాలి**
**మీ నిర్ణయాలతో రాష్ట్రంపై శాశ్వతంగా ఆర్థికభారం**
**కేసీఆర్, హరీశ్‌రావులపై ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ధ్వజం**

పైసలు రావనే దానిని నిర్మించలేదు. ఆ బ్యారేజీ నిర్మించి ఉంటే 100 కి.మీ. వరకు గ్రావిటీ ద్వారా నీళ్లు వచ్చేవి. అలాకాకుండా 100 కి.మీ. దిగువకు వెళ్లి మేడిగడ్డ నుంచి నీటిని పైకి ఎత్తిపోసి, వరదలు వస్తే మళ్లీ దిగువకు వదులుతున్నారు. ఇది ఎత్తిపోతలు కాదు. తిప్పిపోతల పథకం. తెలంగాణ ఏర్పడే నాటికి ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టు పనులు చేపట్టగా 2016 నాటికి రూ.11,679 కోట్లు వ్యయం చేశారు. అయినా ఆ ప్రాజెక్టును మార్చారు. మేడిగడ్డ బ్యారేజీ వైఫల్యానికి ప్రధాన కారకులు కేసీఆర్, హరీశ్‌రావులే. 2018 వరకు నీటిపారుదలశాఖ మంత్రిగా ఉండి ప్రజాధనం దుర్వినియోగం చేసినందుకు హరీశ్‌రావు ప్రజలకు బేషరతుగా క్షమాపణ చెప్పాల్సింది పోయి ఎదురుదాడికి దిగుతున్నారు. తుమ్మిడిహెట్టి వద్ద నీటి లభ్యత లేదని ఏ రోజూ కేంద్ర జలసంఘం (సీడబ్ల్యూసీ) చెప్పలేదు. నీటిపారుదలపై మీరు చేసిన అప్పులకు ఏటా రూ.16 వేల కోట్ల వడ్డీ కట్టాల్సి వస్తోంది. కాళేశ్వరం పంపుహౌసులన్నీ నడిపిస్తే ఏటా రూ.10 వేల కోట్ల విద్యుత్తు బిల్లు వస్తుంది. తుమ్మిడిహెట్టి వద్ద ప్రాజెక్టు నిర్మించి ఉంటే రూ.వెయ్యి కోట్ల విద్యుత్తు బిల్లు వచ్చేది.




# నేడు మంత్రివర్గ విస్తరణ

మరో ఆరు స్థానాలను భర్తీ చేయాల్సి ఉంది. అయితే ఏడాదిన్నరకు పైగా కేబినెట్ విస్తరణ జరగలేదు. దీంతో కాంగ్రెస్ పార్టీలో ఆశావాహుల సంఖ్య పెరిగింది. తమకు అవకాశం ఇవ్వాలంటూ అధిష్టానం చుట్టూ నేతలు తిరుగుతున్న పరిస్థితి.

**రాష్ట్ర మంత్రివర్గ విస్తరణకు రంగం సిద్ధమైంది. కొత్తగా ముగ్గురికి చోటు దక్కనుంది. ఆదివారం మధ్యాహ్నం 12.00 - 12.20 గంటల మధ్య ప్రమాణస్వీకారం జరగనుంది.**

**హైదరాబాద్:,మనసాక్షి:** రాష్ట్ర మంత్రివర్గ విస్తరణకు రంగం సిద్ధమైంది. కొత్తగా ముగ్గురికి చోటు దక్కనుంది. ఆదివారం మధ్యాహ్నం 12.00 - 12.20 గంటల మధ్య ప్రమాణస్వీకారం జరగనుంది. విశ్వసనీయవర్గాల సమాచారం ప్రకారం.. బీసీల నుంచి వి.శ్రీహరి ముదిరాజ్, ఎస్సీల నుంచి వివేక్ (మాల), అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ (మాదిగ)లకు చోటు లభించనుంది. శాసనసభ ఉప సభాపతిగా రామచంద్రునాయక్‌ను ఎంపిక చేసినట్లు తెలిసింది. విస్తరణలో సామాజిక న్యాయాన్ని పరిగణనలోకి తీసుకుని ఎస్సీ, ఎస్టీ, బీసీలకు మాత్రమే ప్రాధాన్యం ఇవ్వాలని అధిష్ఠానం నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. కాగా మంత్రివర్గ విస్తరణలో సుదర్శన్‌రెడ్డి, కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిల పేర్లు మొదటి నుంచీ వినిపించినా ప్రస్తుతానికి ఎస్సీ, బీసీలకు మాత్రమే అవకాశం ఇవ్వాలని అధిష్ఠానం చెప్పినట్లు తెలిసింది. అయితే మాదిగ సామాజికవర్గంతోపాటు ఎస్టీల నుంచి కూడా ఒకరికి అవకాశం ఇవ్వాలని.. నిజామాబాద్ జిల్లా నుంచి సుదర్శన్‌రెడ్డికి కూడా చోటు కల్పించాలని ముఖ్యమంత్రి పట్టుబడుతున్నట్లు సమాచారం. కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి అవకాశం ఇస్తే ఆయన సోదరుడు, మంత్రి వెంకట్‌రెడ్డిని కూడా కొనసాగించడం కష్టమని, ఇద్దరిలో ఒకరికి మాత్రమే చోటు కల్పించాల్సి ఉంటుందని అధిష్ఠానం స్పష్టంచేయడంతో ఈ అంశాన్ని ప్రస్తుతానికి పక్కనపెట్టినట్లు తెలిసింది.గతంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, సీనియర్ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్, కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్‌లతో కాంగ్రెస్ అధిష్ఠానం చర్చించింది. అందరి అభిప్రాయాలు విన్న తర్వాత ఎవరెవరికి చోటు కల్పించాలో నిర్ణయం చెబుతామన్న అధిష్ఠానం శనివారం తన అభిప్రాయాన్ని తెలిపినట్లు సమాచారం. అనంతరం పార్టీకి సంబంధించిన పలువురు నాయకులతో

ముఖ్యమంత్రి చర్చించినట్లు తెలిసింది. నాలుగో పేరును ప్రస్తుతానికి పక్కనపెట్టి రాష్ట్ర మంత్రివర్గ విస్తరణకు రంగం సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ముగ్గురికి అవకాశం కల్పిస్తే మరో మూడు స్థానాలు ఖాళీగా ఉంటాయి. వీటితోపాటు చీఫ్ విప్ పదవి భర్తీకి కూడా కసరత్తు సాగుతోంది. బీసీల నుంచి ఆది శ్రీనివాస్ ప్రస్తుతం శాసనసభలో విప్‌గా ఉన్నారు. గ్రేటర్ హైదరాబాద్‌తో పాటు ఉమ్మడి రంగారెడ్డి జిల్లా నుంచి మంత్రివర్గంలో ఎవరూ లేనందున వికారాబాద్ ఎమ్మెల్యే, సభాపతి ప్రసాద్‌కుమార్‌ను మంత్రివర్గంలోకి తీసుకుని అదే సామాజికవర్గానికి చెందిన మరొకరికి సభాపతి పదవి ఇస్తే ఎలా ఉంటుందనే అంశం కూడా పార్టీ పరిశీలనలో ఉన్నట్లు నేతలు

చెబుతున్నారు. మంత్రి పదవుల కోసం గట్టిగా పోటీపడుతున్నవారిలో ఒకరికి చీఫ్ విప్ పదవి ఇచ్చి సర్దుబాటు చేసే అవకాశాలున్నాయి. గత 4 రోజులుగా హైదరాబాద్‌లోనే ఉన్న మీనాక్షి నటరాజన్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో విస్తృతంగా చర్చించిన

నేపథ్యంలో సామాజిక న్యాయాన్ని దృష్టిలో పెట్టుకుని విస్తరణ ఉండాలని

అధిష్ఠానానికి సూచించినట్లు కూడా ప్రచారం జరుగుతోంది. పార్టీ లైనుకు భిన్నంగా ఎవరు మాట్లాడినా తదుపరి పదవుల్లో వారికి ప్రాధాన్యం ఉండదని స్పష్టం చేస్తున్నట్లు సమాచారం.ఎస్సీ వర్గీకరణ అమలుకు దేశంలోనే తొలిసారి తెలంగాణ ప్రభుత్వం శ్రీకారం చుట్టినందున దానిప్రకారం మంత్రివర్గంలో తమ వర్గానికి తగు ప్రాతినిధ్యం కల్పించాలని మాదిగ సామాజికవర్గ ఎమ్మెల్యేలు శనివారం సీఎం రేవంత్‌రెడ్డి నివాసానికి వెళ్లి వినతిపత్రం అందజేశారు. అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, వేముల వీరేశం, సామేల్, కవ్వంపల్లి సత్యనారాయణ, కాలె యాదయ్య సీఎంను కలిసినవారిలో ఉన్నారు.



## రాజకీయ లబ్ధి కోసం కాంగ్రెస్

# విషప్రచారం

- కమిషన్ ముందు వాస్తవాలు ఉంచుతా
- కాళేశ్వరంపై ఎవ్వరికీ భయపడేది లేదు
- కాళేశ్వరం ద్వారా లక్ష ఎకరాలకు పైగా నీరందిచిన ఘనత మాది
- నీళ్లు ఇవ్వలేదని కాంగ్రెస్ దుష్ప్రచారం చేస్తోంది
- విచారణకు వెళ్లడం ద్వారా నిజాలు నిరూపిస్తా
- మాజీమంత్రి హరీష్ రావు వెల్లడి

రాజకీయ లబ్ధి కోసం కాంగ్రెస్ విషప్రచారం కాళేశ్వరంపై తప్పడు ప్రచారాల గందరగోళం నీళ్లిచ్చి కన్నీళ్లు తుడిచిన ఘనత కెసిఆర్‌ది ఈ ప్రాజెక్టు వల్లనే యాసంగిలోనూ పంటలు వాస్తవాలు- దుష్ప్రచారాలు..పై హరీష్ రావు పవర్‌పాయంట్ ప్రజెంటేషన్

2లో..





2లో..

## కాంగ్రెస్, బిజెపిలు గోదావరి,కృష్ణ దోపిడీ

- తెలంగాణ రైతాంగానికి కెసిఆర్ శ్రీరామరక్ష
- రైతు ప్రయోజనాలు కాపాడేది బిఆర్ఎస్మాత్రమే
- కాళేశ్వరంపై కావాలనే పదేపదే అబద్దాల ప్రచారం
- మాజీమంత్రి, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రిసడెంట్ కెటిఆర్

# కాళేశ్వరం వివాదంలోకి లాగే యత్నం

**హైదరాబాద్,మనసాక్షి::** కాళేశ్వరం వివాదంలోకి తనను కావాలని లాగుతున్నారని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. కాళేశ్వరం కమిషన్ ఎదుట మాజీ మంత్రి ఈటల అబద్ధాలు చెప్పారన్నారు. సబ్ కమిటీకి, కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధం లేదని.. మేడిగడ్డ ప్రాజెక్టుకు అనుమతులు ఇచ్చిన తర్వాత కమిషన్ వేశారని చెప్పారు. కాళేశ్వరం విషయంలో మాజీ మంత్రి ఈటల చేసిన ప్రకటన పూర్తిగా అవాస్తవమని చెప్పారు. హైదరాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కమిషన్ ముందు ఈటల అబద్ధాలు చెప్పాల్సిన అవసరమేంటి? ఈటల ఆనాలోచితంగా వాంగ్మూలం ఇచ్చారా? అలాంటి పరిస్థితులు వచ్చాయా? తప్పుడు ప్రకటనలతో ఎక్కువ రోజులు మభ్యపెట్టలేరు. కాళేశ్వరంపై సబ్ కమిటీ-

ఎప్పుడూ నివేదిక ఇవ్వలేదు. వివరాలన్నీ కమిషన్ దృష్టికి తీసుకెళ్తాను. నేను సుమోటోగా కమిషన్ ముందుకు వెళ్తాను. ప్రాణహితపై మాత్రమే స్టేటస్ రిపోర్టు ఇచ్చాం. పెండింగ్ ప్రాజెక్టులపై మాత్రమే తెలంగాణ ప్రభుత్వం కమిషన్ వేసిందని తుమ్మల స్పష్టం చేశారు.ఈటల రాజేందర్ చేసిన ప్రకటన అవాస్తవమని.. కమిషన్ ముందు అబద్దాలు చెప్పాల్సిన అవసరం ఏంటని.. ప్రశ్నించారు. ఈటెల తన వాంగ్మూలాన్ని అనాలోచితంగా ఇచ్చారా లేక ఇవ్వాల్సిన పరిస్థితులు వచ్చాయా అని అడిగారు.

తప్పుడు ప్రకటనలతో ఎక్కువ రోజులు మభ్యపెట్టలేరని పేర్కొన్నారు. తాను సుమోటోగా కాళేశ్వరం కమిషన్ ముందుకు వెళ్తానని మంత్రి తెలిపారు. కాళేశ్వరంపై సబ్‌కమిటీ- ఎప్పుడూ నివేదిక ఇవ్వలేదని.. అందుకు సంబంధించిన వివరాలన్నీ కమిషన్ దృష్టికి తీసుకెళ్తానని అన్నారు.



# వచ్చే ఐదురోజులు వానలేవానలు

**వాతావరణ శాఖ చల్లటి కబురు**

మళ్లీ ఎండలు దంచికొడు తున్నాయి. భానుడు ప్రతాపం చూపుతుండడంతో జనం బెంబేలెత్తిపోతున్నారు. అయితే, ద్రోణి ప్రభావంతో తెలంగాణలో రాగల ఐదురోజులు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం పేర్కొంది.



2లో..

## బనకచర్లపై కేంద్రం ఎలాంటి నిర్ణయం

# తీసుకోలేదు

- ఎపి ప్రభుత్వం కేంద్రానికి డిపిఆర్ ఇచ్చింది
- సిఎం రేవంత్ కూడా జలవనరుల శాఖను కలవాలి
- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు

త్వరలో అధ్యక్షుడి ఎన్నిక ఉంటుంది.. నేను మరోసారి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా ఉండను.. సేవ్ తెలంగాణ నినాదంతో బీజేపీ ముందుకు వెళ్తుంది.. తెలంగాణలో అధికారమే లక్ష్యంగా ముందుకెళ్తాం అన్నారు.



2లో..

# కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించాలి

**కొల్చారం, జూన్ 07,మన సాక్షి:**



కొల్చారం మండలం సంగాయి పేట్ గ్రామంలో పోలంపల్లి పెంటయ్య గార్డెన్స్ లో మన దేశ ప్రధానమంత్రి 11 సంవత్సరాల సుపరిపాలన సందర్భంగా వివిధ గ్రామాల పార్టీ కార్యకర్తలతో మీటింగ్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల ప్రభారిగా విచ్చేసిన చంద్రం గౌడ్. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మండల ప్రభారి చంద్రం గౌడ్ కార్యకర్తలకు శక్తి కేంద్రం ఇంచార్జ్ లకు బూత్ అధ్యక్షులకు రాబోయే చేసే కార్యక్రమాల గురించి దిశా నిర్దేశం చేశారు.

ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి బిజెపి కొల్చారం మండల పార్టీ అధ్యక్షుడు ఘన్పూర్ హరీష్ మాట్లాడుతూ నరేంద్ర మోడీ ఈ 11 సంవత్సరాల లో ఈ దేశానికి, ఈ రాష్ట్రానికి చేసిన మేలు , సంక్షేమ పథకాల గురించి ప్రజలకు తెలియజేయాలని ,భారత దేశాన్ని ప్రపంచంలో నాలుగోవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ ఏర్పడడానికి నరేంద్ర మోడీ సమర్ధవంతమైన నిర్ణయాత్మకైనా నాయకత్వం ఉపయోగపడిందని, అదేవిధంగా ఆపరేషన్ సిందూర్ నిర్ణయం చారిత్రాత్మక విజయం సాధించిందని అలాగే ప్రపంచంలో భారతదేశాన్ని శక్తివంతమైన దేశాన్ని చూసే విధంగా చేసిందని, ఉగ్రవాదంపై పోరుకు ఆపరేషన్ సింధు ప్రపంచం వ్యాప్తంగా కొత్త ఒరవడిని సృష్టించిందని ప్రధానమంత్రి చెప్పారని తెలియజేయడం జరిగింది. జూన్ 5న ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ప్రతి బూతులు ఐదు మొక్కలు నాటాలని తెలియజేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో భారతీయ జనతా మండల పార్టీ ఉపాధ్యక్షులు రవి గౌడ్, వంజరి ఏగొండ, యేల్కుర్తి వెంకట్, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి పల్లె రవికాంత్ , చిట్కుల యాదగిరి మరియు మండల కార్యదర్శి బోయిన నాగరాజు, గిరిజన మోర్చా మండల అధ్యక్షులు కే పూల్ సింగ్, మండల సీనియర్ నాయకులు, పుట్టి ప్రకాష్, మహేష్ యాదవ్, రాజు గారి కృష్ణ, సాయిబాబా గౌడ్, శివప్ప గారి సతీష్, పెద్దన్న గారి మధుసూదన్ గౌడ్, తలారి శ్రీనివాస్, మానయ్య మాందాపూర్ బూత్ అధ్యక్షులు తలారి శేఖర్, యెనిగండ్ల బూత్ అధ్యక్షులు మంగలింగం, శ్రీశైలం యాదవ్, తుక్కాపూర్ బూత్ అధ్యక్షులు ఆయిల కృష్ణ, చిన్న ఘనపూర్ బూతు అధ్యక్షులు నాయకోటీ గోవర్ధన్, రంగంపేట బూత్ అధ్యక్షులు సాయికుమార యువమోర్చా నాయకులు అరుణ్ గౌడ్, సంగమేశ్వర్, సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు

### డిసిసి ఉపాధ్యక్షులు బోలుసని భీంరెడ్డి



**కుల్కచర్ల, జూన్ 07,మన సాక్షి :**

వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో డిసిసి అధ్యక్షులు,పరిగి శాసనసభ్యులు డాక్టర్ టీ. రామ్మోహన్ రెడ్డి ఆదేశానుసారంగా స్థానిక కాంగ్రెస్ నాయకులుతో కలిసి నిరుపేదలైన అర్హులకు ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్స్ డిసిసి ఉపాధ్యక్షులు బోలుసని భీం రెడ్డి అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఇందిరమ్మ కమిటీ కన్వీనర్ సుంకిరెడ్డి కృష్ణారెడ్డి,రైస్ మిల్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ రెడ్డి,మాజీ ఎంపిటిసి చెలిమిళ్ళ ఆనందం,జక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మోత్కూర్ వెంకటేష్,వేపూరి నర్సింలు,కృష్ణయ్య, మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ కొమ్ము శ్రీనివాస్, ఇంద్రమ్మ కమిటీ మెంబర్స్ బైరం లక్ష్మి,దంతే మంగమ్మ,గాదె వెంకటేష్,పి.బాలు చెందర్, ఉటువల్లి మహిపాల్,వేపురి రాజు, అంజిలయ్య,లావణ్య, నర్సమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ ఈటలకు బోనాల ఆహ్వానం



**రాజేంద్రనగర్, జూన్ 07, మన సాక్షి :**

అత్యంత చారిత్రాత్మక గోల్కొండ వేడుకలకు సంబంధించి జూన్ 26న నిర్వహించే అమ్మవారి జూలుస్ కార్యక్రమంలో పాల్గొనాలని మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్ కు ఆహ్వానం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఏడాది గోల్కొండ బోనాలు ఉత్సవాలను అత్యంత వైభవంక నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. కార్యక్రమంలో పాల్గొని అమ్మవార్ల కృపకు పాత్రులు కావాలని ఎంపీ ఈటల రాజేందర్ ను కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టోలిచౌకి బిజెపి ప్రెసిడెంట్ శ్రీకాంత్ చారి, గోల్కొండ అమ్మవార్ల టెంపుల్ ప్రొఫెషనల్ వర్కర్స్ అడ్వైజర్ సాయిబాబా చారి, మహంకాళి అమ్మవారి పూజారి సురేష్ చారి, మల్లేష్ చారి జగదీష్ శివరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## గౌడ ఆత్మీయ సమ్మేళనంకు తరలిరావాలి



**నేలకొండపల్లి, జూన్ 07,మన సాక్షి:**

ఈ నెల 9 ఖమ్మంలో జరిగే గౌడ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంకు అధిక సంఖ్యలో తరలిరావాలని గోపా జిల్లా అధ్యక్షుడు బొల్లికొండ శ్రీనివాస్ గౌడ్ పిలుపునిచ్చారు. మండలం లోని నేలకొండపల్లి, సింగారెడ్డిపాలెం, బైరవునిపల్లి తదితర గ్రామాలలో శనివారం కరప్రతాల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా నేలకొండపల్లి లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 9న రఘునాథపాలెం లో గౌడ కమ్యూనిటీ హాలు నిర్మాణం కు శంఖుస్థాపన ' చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంకు టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్కుమార్, మంత్రులు పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మినారాయణ తదితరులు -హాజరువుతున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ను విజయవంతం చేయాలని కోరారు. ఈ విలేకర సమావేశంలో సంఘం రాష్ట్ర నాయకులు తిరుమలరావు, కాసాని నాగేశ్వరరావు, జెర్రిపోతుల సత్యనారాయణ, బొలగాని శ్రీనివాస్, పోలంపల్లి నాగేశ్వరరావు, అనంతు సత్యనారాయణ, బోయినపల్లి శ్రీనివాస్, రాంభాస్కర్, జెర్రిపోతుల నాగమురళీకృష్ణ. బండి పుష్పలత, మేకపోతుల సురేష్, గుండు మహేష్, ఎడవల్లి వెంకటేష్, కాసాని మహేష్ గౌడ్, హరితేజ, సైదులు, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## పద్మా రెడ్డి కుటుంబానికి త్రిపుర గవర్నర్ పరామర్శ

**నాచారం,జూన్ 07,మన సాక్షి:**



నాచారంలో త్రిపుర గవర్నర్ నల్లు ఇంద్రసేన రెడ్డి దివంగత బీజేపీ నాయకుడు అంపాలా పద్మ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మల్కాజ్గిరి పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థిగా పోటీ చేసినప్పుడు పద్మ రెడ్డి పార్టీ విజయం కోసం అవిశ్రాంతంగా కృషి చేశారని,అప్పటి నుంచి తమకు పరిచయం ఉందని తెలిపారు. వారి మరణం బాధాకరమని, వారి ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలగాలని భగవంతుని ప్రార్థిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్, మేడ్చల్ అర్బన్ జిల్లా అధ్యక్షులు శ్రీ మల్లారెడ్డి, వై. సత్యనారాయణ రావు, రవి నాయక్, మర్రి మోహన్ రెడ్డి, బాల చందర్, డివిజన్ అధ్యక్షులు కొమ్మగల్ల నవీన్ కుమార్, రాగిరి మోహన్ రెడ్డి, మల్కా ప్రకాష్, రవికాంత్, ఉదయ్, కిరణ్, వెంకటేష్ గౌడ్, ఆనంద్, రవీందర్ రెడ్డి, బాలు, దయ గౌడ్, కృష్ణ, శేఖర్, వెంకటేష్, మంజు, జ్యోతి, లావణ్య,చింటూ తదితరులు పాల్గొన్నారు.

## సబ్ స్టేషన్ పెన్సింగ్ ధ్వంసం చేసిన బాధితుడు

**నేలకొండపల్లి,జూన్ 07,మన సాక్షి:**



విద్యుత్ సబ్ స్టేషన్ స్థలం తమదని...తనను మోసం చేశారని బాధితుడు శనివారం సబ్ స్టేషన్ పెన్సింగ్ ను ధ్వంసం చేసి... స్వాధీనం చేసుకునేందుకు ప్రయత్నించాడు. పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. బాధితుడు కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. నేలకొండపల్లి మండలం లోని చెరువుమాధారం గ్రామానికి చెందిన ఆకుల నరసింహారావు గత 11 ఏళ్ల క్రితం గ్రామంలో నిర్మించిన విద్యుత్ సబ్ స్టేషన్ కు అవసరమైన స్థలం ను ఇచ్చిన సమయంలో ఉద్యోగం ఇస్తామని చెప్పి..తరువాత మోసం చేశారని బాధితుడు ఆరోపించారు. నాలుగేళ్లగా సబేస్టేషన్ లో వెట్టి చాకిరి చేయించుకుని వేతనాలు కూడ ఇవ్వలేదని...పైగా తొలిగించారని ఆరోపించారు.తనకు న్యాయం కోసం అధికారుల చుట్టూ తిరిగితే అపహాస్యం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు.అందుకు తన భూమిని స్వాధీనం చేసుకునేందుకు శనివారం %ొ% సబ్ స్టేషన్ పెన్సింగ్ రాళ్ల ను ధ్వంసం చేసినట్లు పేర్కొన్నారు. విద్యుత్ శాఖ అధికారుల ఫిర్యాదు మేరకు స్థానిక పోలీసులు ఘటనా స్థలం కు చేరుకుని బాధితుడును అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా బాధితుడు నరసింహారావు మాట్లాడారు...వారం రోజుల లో తనకు న్యాయం చేయకపోతే నా భూమి వరకు సబ్ స్టేషన్ లోకి వెళ్లి హద్దులు ఏర్పాటు చేసుకుంటానని హెచ్చరించారు.

## గౌని వెంకన్న కుటుంబాని పరామర్శ



**మహబూబాబాద్ జిల్లా,జూన్ 07, మన సాక్షి:**

మహబూబాబాద్ జిల్లా లోని కల్లుగీతకార్మికసంఘం జిల్లా ప్రధానకార్యదర్శి గౌని వెంకన్న తల్లి చుక్కమ్మ శుక్రవారంరోజున మృతి చెందగా శనివారం రోజు మహబూబాబాద్ మున్సిపల్ పరిధిలోని ఈదులపూసపల్లిలో చుక్కమ్మ చిత్రపటం ఎదుట నివాళు లు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించిన టియుడబ్ల్యూజే ఐజేయు మహబూబాబాద్ జిల్లాఅధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్. జిల్లా ప్రధానకార్యదర్శి గాడిపెల్లి శ్రీహరి,జిల్లా నాయకులు గాడిపెల్లి యాదగిరి,గాడిపెల్లి శ్రీనివాస్, టియుడబ్ల్యూజే (హెచ్-143) జిల్లా కో-కన్వీనర్ గాడిపెల్లి శేఖర్, చిన్నగూడూరు గౌడ్ సొసైటీ అధ్యక్షుడు గాడిపెల్లి నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు శర వేగంగా పూర్తి చేసుకోవాలి

**నేలకొండపల్లి,జూన్ 07,మన సాక్షి :**



ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు శరవేగంగా పూర్తి చేసుకోవాలని నేలకొండపల్లి మేజర్ పంచాయతీ మాజీ సర్పంచ్లు వంగవీటి నాగేశ్వర రావు, మామిడి వెంకన్నలు సూచించారు. మండలం కేంద్రంలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలకు శనివారం శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాతనే పేదోడి సొంతింటి కల నెరవేరుతుందని అన్నారు. మంత్రి శ్రీనివాసరెడ్డి చొరవతో అర్హత కలిగిన ప్రతీ ఒక్కరికి ఇళ్ల ను మంజూరు చేస్తారని తెలిపారు. పదేళ్లలో ఒక్క ఇల్లు కూడ ఇవ్వలేని బీఆర్ఎస్. నాయకులకు మాట్లాడే అర్హత లేదని అన్నారు. రాష్ట్రం ను అప్పుల పాలు, చేసి వెళ్లితే... ఏడాదిలోనే ప్రగతి చేసి చూపించామని పేర్కొన్నారు. ఇచ్చిన ప్రతీ హామీని అమలు చేసి తీరుతామని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల కార్యక్రమం నిరంతరం జరిగే ప్రక్రియ అన్నారు. అర్హత ఉన్న ప్రతీ . పేదోడికి ఇంటిని మంజూరు చేసారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటి సభ్యులు సుభాన్, దేవాలయం చైర్మన్ కనమర్లపూడి రమేష్, జెర్రిపోతుల సత్యనారాయణ, లక్కం ఏడుకొండలు, జెర్రిపోతుల అంజిని, కుక్కల హనుమంతరావు, కడియాల నరేష్, జాన్రెడ్డి, అనంతు సత్యనారాయణ, మల్లయ్య, నాగరాజు, సామాల కోటేశ్వరరావు, ఐతనబోయిన శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడపవద్దు



**నారాయణపేట టౌన్, జూన్ 07, మన సాక్షి :**

జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు నారాయణపేట జిల్లా కేంద్రంలో శనివారం ఏఎస్ఐ. ఆంజనేయులు ఆధ్వర్యంలో పట్టణ పోలీసులు ముమ్మరంగా వాహనాల తనిఖీలు చేశారు. పలు వాహనదారులకు బ్రీత్ అనలైజర్ తో డ్రంకన్ కండిషన్ తనిఖీ చేసి 05 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేయడం జరిగింది అని ఏఎస్ఐ తెలిపారు.ఈ సందర్భంగా ఏఎస్ఐ. ఆంజనేయులు మాట్లాడుతూ వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడపరాదని మద్యం సేవించి వాహనాలు నడిపితే రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రాణాలు పోయే అవకాశం ఉంటుందని తెలిపారు. కావున వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడపరాదు అని వాహనదారులకు సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడిపే వారికి జరిమానా తో పాటు జైల్ శిక్ష విధించడం జరుగుతుందని, మద్యం సేవించిన కేసులు పునరావృత్తం అయితే వాహనాన్ని సీజ్ చేయడం జరుగుతుందని దాంతో పాటు డ్రైవింగ్ లైసెన్స్ రద్దు చేయడం జరుగుతుందని తెలిపారు. అలాగే వాహనదారులు రోడ్డు భద్రతా నియమాలు పాటించి సురక్షితంగా తమ గమ్యస్థానాలకు చేరుకోవాలని తెలిపారు. ప్రజలు అత్యవసర సమయంలో డయల్ 100 కి సమాచారం ఇవ్వాలని తెలిపారు.

## వైజయంతి సిల్క్స్ షో రూమ్ ప్రారంభం



**శేరిలింగంపల్లి,జూన్ 07,మన సాక్షి:**

చందానగర్ డివిజన్ పరిధిలోని శ్రీరామ్ నగర్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన వైజయంతి సిల్క్స్ షోరూ మ్ నుపీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ ముఖ్యఅతిథిగా పాల్గొని మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ , చందానగర్ డివిజన్ సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డితో కలిసి పాల్గొని శంకుస్థాపన చేశారు. సందర్భంగా పీఏసీ చైర్మన్ గాంధీ మాట్లాడుతూ వైజయంతి సిల్క్స్ షోరూమ్ ను ప్రారంభించుకోవడం చాలా సంతోషకరమైన విషయం అని,సమానము కావున నాణ్యత పాటిస్తూ వినియోగదారులకు మంచి సేవలు అందిస్తూ వారి మనసును చూరగొన్నలని, వినియోగదారుల అభిరుచికి తగ్గట్టు నడుచుకోవాలని వారి మన్ననలు పొందలని ,వ్యాపారంలో మరింత విస్తరించి దినదినాభివృద్ధి చెందలని పీఏసీ చైర్మన్ గాంధీ నిర్వాహకులకు తెలియచేశారు. సామాన్య ప్రజలకు సరసమైన ధరలకు అందుబాటులోకి తీసుకురావడం, కస్టమర్ల అభిరుచికనుగుణంగా,మార్కెట్ పోటీతత్వంలో సరికొత్త రకాల చీరల తో అందుబాటులోకి రావడం గొప్ప శుభపరిణామం అని పీఏసీ చైర్మన్ గాంధీ తెలియచేసారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, సందీప్ రెడ్డి, నరేందర్ బల్లా తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు చదువుతో పాటు క్రీడలు అలవర్చుకోవాలి

**నారాయణపేట టౌన్, జూన్ 07, మన సాక్షి :**



విద్యార్థులు చదువుతో పాటు క్రీడారంగంలో రాణిస్తే మంచి భవిష్యత్తు ఉంటుందని జిల్లా క్రీడల అధికారి శెట్టి వెంకటేష్ అన్నారు. శనివారం నారాయణపేట మండలం జాజాపూర్ జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో నెల రోజులపాటు వేసవి క్రీడా శిక్షణ శిబిరం ముగింపు శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారులు వేసవి క్రీడా శిక్షణ శిబిరాలను సద్వినియోగం చేసుకొని రాష్ట్ర జాతీయస్థాయిలో మన నారాయణపేట జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు.క్రీడలు ఆడడం వల్ల చెడు అలవాట్లకు బానిస కాకుండా ఉంటారని ప్రతినిత్యం విద్యార్థులు పిల్లలకు వేసవి శిక్షణ శిబిరానికి పంపిస్తే వాళ్లు క్రీడల్లో మంచి ప్రతిభను కనబరుస్తారనిఅన్నారు. నిజమైన ఆరోగ్యవంతులు క్రీడాకారులు లేని క్రీడా స్ఫూర్తిని చాటి నారాయణపేట జిల్లాను ప్రథమ స్థానంలో నిలపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కోచ్ రమేష్ పిడీలు రమణ సాయినాథ్ క్రీడాకారులు కనకప్పలతోపాటు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి

**మహబూబాబాద్,జూన్ 07,మన సాక్షి:**



మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని జర్నలిస్టుల సమస్యలని పరిష్కరించాలని మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్ కు వినతిపత్రం అందజేసినట్లు టియుడబ్ల్యూ జే హెచ్ 143 మహబూబాబాద్ జిల్లా కో కన్వీనర్ గాడిపెల్లి శేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్కింగ్ జర్నలిస్టుల లకు ఇందిరమ్మ ఇండ్లు, రైల్వే పాస్ అందేలా చూడాలని వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. ఎంపీ సానుకూలంగా స్పందించారని వర్కింగ్ జర్నలిస్టులకు న్యాయం చేస్తానని హామీ ఇచ్చారని తెలిపారు.

# ఉత్తమ పోలీస్ అధికారిగా ఉదయ్ కుమార్ రెడ్డి గుర్తింపు పొందారు

**ఖమ్మం సీపీ సునీల్ దత్**

**నేలకొండపల్లి, జూన్ 07,మన సాక్షి:**



ఐపీఎస్ చేసి పదవీ విరమణ పొందిన దేవరపల్లి ఉదయ్కుమార్రెడ్డి పని చేసిన ప్రతీ చోట ఉత్తమ అధికారి గా గుర్తింపు పొందారని ఖమ్మం సీపీ సునీల్త్ అన్నారు. మెదక్ ఎస్పీ గా పదవి విరమణ పొందిన ఉదయకుమార్రెడ్డి కి తన సొంత గ్రామమైన ఖమ్మం జిల్లా, నేలకొండపల్లి మండలం లోని రామచంద్రాపురం గ్రామంకు తొలి సారిగా శనివారం వచ్చారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఘన స్వాగతం, పలికారు. కుటుంబ సభ్యులు ఏర్పాటు చేసిన ఆత్మీయ సన్మానం కు సీపీ ముఖ్య అతిధిగా వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...ఉద -య్కుమార్రెడ్డి తో నాకు ప్రత్యేక అనుబంధం ఉందని అన్నారు. ప్రభుత్వం ఇచ్చిన దానికి పరిగా న్యాయం చేశారని అన్నారు. పనివిషయంలో మంచి అధికారిగా ప్రశంసలు పొందారని అన్నారు. అనేక స్థాయిలో పోస్టింగ్లు చేశారని అన్నారు. ఇన్ని రోజులు కుటుంబంకు దూరంగా ఉండాల్సి వచ్చిందని...ఇక నుంచి కుటుంబంతో పాటు గ్రామస్తులతో కలిసి ఉండొచ్చునని అన్నారు. ప్రభుత్వం ఉద్యోగం చేసి పదవీ విరమణ పొందిన వారికి సమాజం పై అవగాహన ఉంటుందని అన్నారు. ఉద్యోగ అనంరతం సేవ చేయటంకు సరైన అవకాశం ఉందని అన్నారు. ఓ చిన్న గ్రామంలో ఇంత మంది విశ్రాంతి ఉద్యోగులు ఉన్నారంటే ..ఈ గ్రామం చదువుకు ప్రాధాన్యత ఇస్తున్నారని అర్ధమైందని అన్నారు. ఈ కార్యక్రమం కు తనను అహ్వానించినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఉదయ్ కుమార్ రెడ్డి తో పాటు, గ్రామంలో పదవీ విరమణ పొందిన 36 మందికి ఘన సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో పదవీ విరమణ పొందిన శ్యాంప్రసాద్, శివసామిరెడ్డి, లక్ష్మయ్య, ఎల్. వెంకట్రామిరెడ్డి, గ్రామ పెద్దలు లంకెల మస్తాన్రెడ్డి, పల్లెబోయిన లక్ష్మినారాయణ, పల్లెబోయిన నాగేశ్వరరావు, జడ వెంకటేశ్వర్లు, బైరం సుందర్ తదితరులు పాల్గొన్నారు.

# సైనికుల సేవలు చిరస్మరణీయం



**చిన్నగూడూరు,జూన్ 07,మన సాక్షి:**

ఉగ్రవాదుల దుశ్చర్యకు వ్యతిరేకంగా భారత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆపరేషన్ సింధూర్ లో కీలకంగా పాల్గొని ఉగ్రవాదుల స్థావరాలను ధ్వంసం చేసిన మానుకోట జిల్లా చిన్న గూడూరు మండలం జయ్యారం గ్రామానికి చెందిన వీరజవాన్ దేశగాని రవి గౌడ్ ఆపరేషన్ సింధూర్ విజయవంతమై వారి స్వగ్రామానికి మొదటిసారిగా వచ్చిన సందర్భంగా వారిని మర్యాదపూర్వకంగా కలిసిన బిజెపి మానుకోట జిల్లా అధ్యక్షులు వల్లభ వెంకటేశ్వర్లు. సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు మెంబర్ శ్రీ చీకటి మహేష్ గౌడ్ ఆధ్వర్యంలో కలిసి వారిని పూలమాల శాలువాతో సత్కరించడం జరిగింది. అనంతరం మానుకోట బిజెపి జిల్లా అధ్యక్షులు వల్లభు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ దేశంలో నిరంతరం సైనికులు చేస్తున్న రక్షణ త్యాగాల వల్లనే దేశం ఈరోజు అభివృద్ధి చెందుతుందని ప్రతి ఒక్క సైనికుడు వారి ప్రాణాలను సైతం లెక్కచేయకుండా దేశం కోసం యుద్ధంలో వీరచితంగా పాల్గొనడం వల్లనే ఈరోజు ప్రజలు సంతోషంగా ఉంటున్నారని అన్నారు నరేంద్ర మోడీ నాయకత్వంలో ప్రతి సైనికుడి ఎంతో స్వేచ్ఛతో విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. 22 సంవత్సరాలుగా నిరంతరం దేశసేవకై పోరాటం చేస్తున్న వీర జవాన్ దేశ గాని రవి గౌడ్ ను సన్మానించుకోవడం నేను చాలా అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు ఈ కార్యక్రమంలో మానుకోట పార్లమెంట్ కో కన్వీనర్ సింగారం సతీష్, చిన్న గూడూర్ మండల అధ్యక్షులు ఘనగాని వేణు, జిల్లా కౌన్సిల్ సభ్యురాలు సారెడ్డి రాణి రెడ్డి, దాసరి మురళి, కారుపోతుల ఉప్పలయ్య, చిన్నాల ప్రవీణ్, అల్లం సాయికుమార్, గుండ గాని భరత్, బెడితే మధు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# ఆర్టీసి యాత్రా ప్యాకేజీని సద్వినియోగం చేసుకోవాలి



**నారాయణపేట టౌన్,జూన్ 07,మన సాక్షి :**

వివిధ యాత్రా స్థలాలకు ఆర్టీసి ప్రత్యేక ప్యాకేజీతో నడిపించే బస్సులను అందరూ సద్వినియోగం చేసుకోవాలని నారాయణపేట మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందు నామాజీ అన్నారు. శనివారం ఆయన కార్యాలయంలో ఆర్టీసి మార్కెటింగ్ సభ్యులతో కలిసి ప్రత్యేక ప్యాకేజీ గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టీసి యానగుంది మొదలు కొని అరుణాచలం వరకు ప్రత్యేక రాయియితో. బస్సులు నడపడం ప్రజలకు ఎంతో సౌకర్యంగా ఉందని అన్నారు. యాత్రలకు సామూహికంగా వెల్లే కుటుంబాలు, విద్యార్థిలు,వివిధ సంఘాలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసి మార్కెట్ కమిటీ సభ్యులు హన్మంతు,ఎల్.సురేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# గౌడ్ కమ్యూనిటీ హాల్‌కు మంత్రి పొంగులేటి శంకుస్థాపన



**ముదిగొండ , జూన్ 07,మన సాక్షి:**

మండలంలోని గౌడ్ సామాజికాభివృద్ధికి మరొక మైలురాయిగా నిలిచే గౌడ్ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం జరగనున్న సందర్భంగా, రాష్ట్ర రెవెన్యూ, సమాచార గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని ముఖ్య అతిథిగా హైదరాబాద్ లో వారి అధికారిక నివాసంలో ఆహ్వానించారు. ఈ ఆహ్వానం పత్రికను గోపా గౌరవ అధ్యక్షులు కేసగాని రాజశేఖర్ గౌడ్ జిల్లా గౌడ సంఘం ప్రముఖ నాయకులు వట్టికూటి సైదులు గౌడ్ లు స్వయంగా మంత్రి అధికార నివాసంలో అందజేశారు. ఈ సందర్భంగా వారు జిల్లాలో గౌడ్ కమ్యూనిటీ హాల్ ప్రాముఖ్యత, గౌడ్ కుల విశిష్టత, యువత సాంఘిక బలకేంద్రంగా మారే అవసరం గురించి వివరించారు. శ్రీనివాస్ రెడ్డి, గౌడ సామాజిక రంగం తమకు రాజకీయంగా, సాంఘికంగా ఎల్లప్పుడు అండగా నిలుస్తున్నది అని అభినందిస్తూ, "ఇలాంటి శ్రమాపరుల కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి నేను తప్పకుండా హాజరవుతాను," అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం విజయవంతం కావాలని, అందరూ కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు. ఇది గౌడ్ కుల సమైక్యతకు, యువతలో అస్తిత్వ బలాన్ని పెంపొందించడానికి ఒక గొప్ప ఉదాహరణగా నిలిచే అవకాశం. కమ్యూనిటీ హాల్ నిర్మాణం ద్వారా సంఘం కార్యక్రమాలు,శిక్షణలు,సాంస్కృతిక వేదికలు ఏర్పడతాయని ఆశించదగ్గది అని తెలియజేశారు.

# ఘనంగా శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి కళ్యాణం

**కొల్చారం, జూన్ 07, మన సాక్షి:**



మెదక్ జిల్లా కొల్చారం మండలం వెంకటాపూర్ గ్రామంలో శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామికి అభిషేకము, అలంకరణ, కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆలయ ధర్మకర్త పట్వారి ప్రసాద్ పంతులు పురోహితుల శ్రీనివాస్ శర్మ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం వైశాఖం లేదా జేష్ఠ మాసంలో కళ్యాణం నిర్వహిస్తామని తెలిపారు ఎంతో ప్రసిద్ధిగాంచిన శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామిని పూజిస్తే సకల లాభాలు కలుగుతాయని స్వామివారి కృపా కటాక్షం వెంకటాపూర్ గ్రామ ప్రజలపై ఎల్లవేళలా ఉండాలని ఆ భగవంతుని కోరుకుంటున్నానని తెలిపారు. అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్వారి ప్రసాద్ పంతులు శ్రీనివాస్ శర్మ, సునీల్ శర్మ, గ్రామ ప్రజలు తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# బీజేపీ ప్రధాన కార్యదర్శిగా కొట్టే వేణు నియామకం



**కూకట్పల్లి,జూన్ 07,మన సాక్షి:**

వివేకానంద నగర్ డివిజన్ బిజెపి ప్రధాన కార్యదర్శిగా కొట్టే వేణు నియమితులయ్యారు కూకట్పల్లి బిజెపి ఇంచార్జ్ ఎం కాంతారావు వివేకానంద నగర్ బిజెపి అధ్యక్షులు డాక్టర్ ఎన్ వంశి రెడ్డి డివిజన్ ప్రబారి వసంత్ యాదవ్ చేతుల మీదుగా కొట్టే వేణు నియామక పత్రాన్ని అందుకున్నారు ఈ సందర్భంగా కొట్టే వేణు మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి ప్రధాన కార్యదర్శిగా నియమించినందుకు మా అధ్యక్షులు డాక్టర్. ఎన్.వంశి రెడ్డి కి ధన్యవాదాలు తెలుపుతూ డివిజన్లో అందరినీ కలుపుకుపోయి రానున్న కాలంలో బిజెపి పార్టీని బలోపేతం చేస్తామని కే వేణు పేర్కొన్నారు.

# ఆయిల్ పామ్ తోటల సాగుతో నెలసరి ఆదాయం

**కోదాడ రూరల్,జూన్ 07,మన సాక్షి:**



దీర్ఘ కాలం పంట అయినా ఆయిల్ పామ్ తోటలను సాగుచేసి నెల నెల ఆదాయం పొందాలని ఉమ్మడి నల్గొండ జిల్లా మాజీ డిసిసిబి చైర్మన్ ముత్తారం పాండురంగారావు అన్నారు. శనివారం కాపుగల్లు గ్రామం లో తన వ్యవసాయ క్షేత్రం లో నూతనంగా ఆయిల్ పామ్ సాగు చేస్తున్న సందర్బంగా ఆయిల్ పామ్ మొక్కను నాటే కార్యక్రమం ను ప్రారంభించారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ ప్రస్తుతం మార్కెట్లో మంచి డిమాండ్ ఉన్న అయిల్ పామ్ తోటలను సాగు చేసినట్లు అయితే రైతులు ఆర్థిక%శీ%గా అభివృద్ధి చెందవచ్చు అని అన్నారు. ఫీల్డ్ ఆఫీసర్ వెంకట్ మాట్లాడుతూ ఆయిల్ పామ్ తోటనాటిన నాలుగవ సంవత్సరం నుంచి దిగుబడి ప్రారంభమవుతుంది అని తెలిపారు. ఆయిల్ పామ్ సాగు చేసే రైతులకు ప్రభుత్వం బిందు సేద్యం, ఎరువులకి, అంతర పంటలకు రాయితీలు ఇస్తుందన్నారు. ఎరువులు అంతర పంటల యాజమాన్యానికి ఒక ఎకరానికి రూపాయలు 4200/– చొప్పున మొదటి నాలుగు సంవత్సరాలు ప్రోత్సాహకం గా డబ్బులు ఇవ్వబడుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో పతంజలి ఆయిల్ పామ్ కంపెనీ ఫీల్డ్ ఆఫిసర్ వెంకట్,, క్షేత్ర సహాయకులు బాలేబోయిన లక్ష్మణ్, నరేష్,తొ పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

# నిర్జల ఏకాదశి స్తంభోద్భవ ఉగ్ర నారసింహుని రూపంలో శ్రీవారు

**మల్కాజిగిరి,జూన్ 07,మన సాక్షి:**



ఆనంద్ బాగ్ శ్రీ లక్ష్మీ వేంకటేశ్వరునికి శనివారం నిర్జల ఏకాదశి కలిసి వచ్చిన సందర్భంగా స్వామివారికి విశేష అలంకరణ సేవ జరిగింది. ఈ మేరకు స్వామివారు స్తంభోద్భవ ఉగ్ర నారసింహుని రూపంలో భక్తులను అనుగ్రహించరు. నేడు స్వాతి నక్షత్రం కలిసి రావడంతో స్తంభోద్భవ ఉగ్ర నారసింహుని రూపంలో శ్రీవారిని అద్భుతంగా అలంకరించి దర్శన భాగ్యాన్ని అందించిన ఆలయ ప్రధాన అర్చకులు ముడుంబై వెంకట రమణా చార్యులు. శనివారం ఏకాదశి కలసి రావడంతో ఆలయం మొత్తం భక్తుల సందడి నెలకొన్నది. అధిక సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకున్నారని ఆలయ ఈఓ ఏబి రవీందర్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు తులసి వేంకట రమణ చార్యులు, క్లర్క్ సంద్ర సుధాకర్, శ్రీవారి సేవ బృందం, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# డ్రైనేజీ లీకేజీ పనులకు మరమ్మతులు



**శేరిలింగంపల్లి,జూన్ 07,మన సాక్షి:**

శేర్లింగంపల్లి 106 డివిజన్ రాజీవ్ గృహకల్పలో గత ఎనిమిది సంవత్సరాల నుండి రోడ్లమీద ఇండ్ల నుండి డ్రైనేజీ నీరు లీకేజీ అయి పారుతుండడంతో స్థానిక కాలనీవాసులు అనేక రోగాల పాలైన జిహెచ్ఎంసి అధికారులు పట్టించుకున్న పాపాన కాలనీవాసులో వాపోయారు, ఏంది మీది సంవత్సరాలుగా కాలనీవాసులు ఇబ్బంది పడుతుంటే కొంతమంది మహిళలు డ్రైనేజీ పనులను అడ్డుకున్నారు, దీంతో స్థానిక కాలనీవాసులు సంబంధిత పోలీసులను పిలిపించి శాంతియుతంగా పనులు జరిపించుకోవాలని గత ఎనిమిది సంవత్సరాల నుండి రోడ్ల నుండి మురుగునీరు ప్రవహిస్తున్న వాళ్లు చేసేది మంచి పని అని అడ్డుకున్న మహిళలను మందలించారు, దీంతో మహిళలు తమ ఇండ్లలోకి వెళ్లిపోయారు, అనిల్, దీప, ఎల్లేష్, భక్తరాజు, లలిత మ్మ, లతోపాటు 30 మంది మహిళలు ఉదయం నాలుగు గంటల వరకు పనులు పూర్తయ్యేంత వరకు వేచి ఉన్నారు.

# శిక్షణ తరగతులను జయప్రదం చేయాలి

**తుర్కపల్లి, జూన్ 07,మన సాక్షి :**




సిపిఎం జిల్లా రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ అన్నారు. శనివారం తుర్కపల్లి మండల కేంద్రంలో సిపిఎం పార్టీ కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ ఈనెల 9 ,10,11 తేదీల్లో యాదగిరిగుట్ట పట్టణంలో నిర్వహిస్తున్న సిపిఎం జిల్లా స్థాయి రాజకీయ శిక్షణ తరగతులకు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. ప్రస్తుతం ఉన్న రాజకీయ పరిణామాలు కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై కార్మిక, కర్షక ,విద్యార్థి, యువజన వ్యతిరేక విధానాలపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పై పోరాటాలు చేపట్టడానికి భవిష్యత్తు కార్యాచరణ రూపొందించడం కోసం తరగతుల నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి పోతరాజు జహంగీర్, కొక్కొండ లింగయ్య, తలారి మాతయ్య తూటి వెంకటేశం పాల్గొన్నారు..

# శ్రీ లక్ష్మి నరసింహ స్వామి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం

## స్వామి వారికి ప్రత్యేక పూజలు, అన్నదాన కార్యక్రమం



**భీంగల్,జూన్ 07,మన సాక్షి:**



భీంగల్ మండలం బడా భీంగల్ గ్రామంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దివ్యమూర్తి విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవం గురువారం అత్యంత వైభవోపేతంగా, శాస్త్రయుక్తంగా నిర్వహించారు. మహిళలు మంగళహారతుల, డప్పు సప్పుల్లా మధ్య స్వామి వారిని ఆలయానికి తీసుకోని వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి. వేద పండితులు మంత్రోచ్చారణల మధ్య విగ్రహ ప్రతిష్ట జరిగింది. విగ్రహ ప్రతిష్ట మహోత్సవం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఆలయం వద్ద హెూమం, యజ్ఞం, కుంకుమర్చన నిర్వహించడం జరిగింది, అలాగే శనివారం రోజు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కమిటీ సభ్యులు ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో భక్తులు హాజరయ్యారు. బడా భీంగల్ లో మూడు రోజుల పాటు గోవిందా గోవిందా నామ స్మరణాలతో మారుమోగింది. ఈ కార్యక్రమంలో వీడీసీ అధ్యక్షులు కొట్టాల సాయిబాబా, కొట్టాల సతీష్, అశోక్, బక్కనోళ్ల గణేష్, గంగాధర్, పెద్దోళ్ల శ్రీకాంత్, గంగారాం, పుప్పాల రాజేశ్వర్, మోహన్, రఘు, శ్రీను, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు..

# అసమానతలు లేని సమాజం కమ్యూనిస్టులతోనే సాధ్యం

## సిపిఐ పార్టీ జాతీయ కౌన్సిల్ సభ్యులు వల్ల వెంకట రెడ్డి

**వేములపల్లి,జూన్ 07,మన సాక్షి:**




వేములపల్లి మండల ఏడవ మహాసభ జిల్లా యాదగిరి అధ్యక్షతన జరిగినది మహాసభ కు సిపిఐ పార్టీ జాతీయ కౌన్సిల్ సభ్యులు వల్ల వెంక రెడ్డి , సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం మాట్లాడుతూ ఆర్థిక సమనత్వం కోసం ఒక మనిషిని ఒక మనిషి దోపిడీ చేయని సమ సమాజ పరిణామ స్థాపన కోసం సిపిఐ పార్టీ పోరాటాలకు సిద్ధం కావాలని వారన్నారు.మండల కేంద్రంలో సిపిఐ పార్టీ ఏడవ మండల మహాసభ జరిగిన భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 100 సంవత్సరాల సుదీర్ఘమైనటువంటి చరిత్ర కలిగినటువంటి పార్టీ బడుగు బలహీన వర్గాల అభ్యున్నత కోసం నిరంతరం ప్రజా పోరాటాలు చేస్తున్న పార్టీ సిపిఐ పెట్టుబడి దారుల దోపిడీదారుల సమాజంలో అసమానతలు విపరీతంగా పెరిగి ధనికులు మరింత ధనికులుగా పేదవాళ్లు మరింత పేదవాళ్లుగా ఆర్థిక అంతరాలు పెరిగిపోయి పేదరికం సమాజంలో విలయ తాండవంచేస్తుందని వారన్నారు. పెట్టుబడిదారీ వ్యవస్థ యొక్క లక్షణాలు అసమానతలు పెంచుకో ను పోషిస్తుందని ఈ విధానాలు ప్రత్యామ్నాయంగా ఈ సమాజంలో అసమానతలు పోవాలంటే దోపిడి పోవాలంటే అసమానతలు లేని దోపిడీ లేని వ్యవస్థ రావాలంటే అది కమ్యూనిస్టు పార్టీ పోరాటాల ద్వారా మాత్రమే సాధ్యమని వారన్నారు.

సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గతంలో ఎన్నికల్లో రాష్ట్ర ప్రభుత్వ ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని జిల్లాలోని పెండింగ్ ప్రాజెక్టులను వెంటనే పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని కి విజ్ఞప్తి చేసినారు రాబోయే స్థానిక సమస్త ఎన్నికలలో సిపిఐ పార్టీ అభ్యర్థులను గెలిపించడం కృషి చేయాలని కోరినారు.ఈ మహాసభలో పాల్గొన్నవారు సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు మద్దిరాల రంగారెడ్డి మిర్యాలగూడ మండల కార్యదర్శి అంజన్న పెల్లి రామలింగం దామర్చర్ల మండల సహాయ కార్యదర్శి శాంతమ్మ ఉదయ్ జిల్లాల శ్రీనివాస్ రెడ్డి మద్దిరాల వెంకటరెడ్డి పుట్టల నాగయ్య పుట్టల కృష్ణ దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్రనాయకులు వల్లంపట్ల ఎంకన్న చాయ్ మున్నయ్య ప్రజానాట్యమండలి నియోజకవర్గ నాయకులు వెన్నెల వెంకన ఒలంపట్ల సుధాకర్ పాల్వాయి సుధాకర్ పుట్టల జయ మాతంగి సత్యం బసక పరమేశు దాసరి లింగయ్య పెదపంగా ఆనందం జిల్లా ఆనందం జిల్లా ధనమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



**సూర్యాపేట రూరల్,07 జూన్,మన సాక్షి:**

సూర్యాపేట మున్సిపల్ పరిధిలోని పిల్లలమర్రి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2003-04 లో పదో తరగతి చదివిన విద్యార్థులు శనివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా జరుపుకున్నారు. నాడు విద్యాబోధన చేసిన గురువులకు పూలు చల్లుతూ స్వాగతం పలికి ప్రత్యేకంగా సన్మానం చేశారు. పాఠశాల రోజుల్లో చేసిన అల్లరి గుర్తుచేసుకున్నారు.ప్రస్తుత యోగ క్షేమాలు అడిగి తెలుసుకొని కుటుంబాలను పరిచయం చేసుకున్నారు అనంతరం ఆడిపాడి అనందంగా గడిపారు. విశ్రాంత ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, సుదర్శన్, ఉపాధ్యాయులు మధుసూదన్, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## ధానధర్మాలు చేస్తూ..పేదల ఆకలి తీర్చే పండగ బక్రీద్

### పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ శ్రీ పటేల్ రమేష్ రెడ్డి



**సూర్యాపేట,జూన్ 07,మన సాక్షి:**

పవిత్ర ఖురాన్ బోధించిన జకాత్, ఫిత్రా వంటి విలువైన సేవా నియమాలను పాటిస్తూ, ధానధర్మాలు చేస్తూ%ూ% పేదల ఆకలి తీర్చే పండగ బక్రీద్ అని అన్నారు. తెలంగాణ పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ శ్రీ పటేల్ రమేష్ రెడ్డి అన్నారు.బక్రీద్ పర్వదిన సందర్భంగా బాషా నాయక్ తండ వద్ద ఉన్న ఈద్గాలో నమాజ్ అనంతరం ముస్లీం సోదరులను కలుసుకొని వారికి బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం అయన మాట్లాడుతూ బక్రీద్ సహనానికి, భక్తి విశ్వాసాలకు ఈ పండుగ ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. శాంతి, కరుణ, సహనం, సామరస్యం,ఐకమత్యం,సోదరభావం స్పూర్తితో ఈ బక్రీద్ పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం లో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఊర రామూర్తి, పిల్లల రమేష్ నాయుడు, వెలుగు వెంకన్న, పారుక్, సాజీద్, కరుణాకర్, దేవేందర్, వెంకన్న, సైదిరెడ్డి, మధు గౌడ్ ఉన్నారు.

## తుర్కపల్లిలో ఘనంగా బక్రీద్ వేడుకలు

**తుర్కపల్లి,జూన్ 07,మన సాక్షి :**

యాదాద్రి జిల్లా తుర్కపల్లి మండల కేంద్రంలో శనివారం బక్రీద్ వేడుకలు మజీద్ మునీర్ లో ముస్లింలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మజీద్ లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ఒకరినొకరు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మజీద్ ఇమామ్ ఇస్రాయిల్, సదర్,జహంగీర్,ఖదీర్, సభ్యులు, జహంగీర్,ముస్తఫా, యాకూబ్, షాదుల్లా, యూసుఫ్, సలీం, గౌస్, ఇస్మాయిల్, ఉస్మాన్,ఇమ్రాన్,మస్తాన్, ముస్లిం యువకులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థగత ఎన్నికల్లో బిజెపి జెండా ఎగరవేయాలి



**చింతపల్లి,జూన్ 07,మన సాక్షి:**

త్వరలో రానున్న సంస్థగత ఎన్నికల కోసం కార్యకర్తలంతా సంసిద్ధంగా ఉండాలని బిజెపి జిల్లా కార్యదర్శి చెన్న మోని రాములు మండల పార్టీ అధ్యక్షులు సముద్రాల నగేష్ లు పేర్కొన్నారు. శనివారం చింతపల్లి మండలం కేంద్రంలో బిజెపి ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేపడుతున్న అభివృద్ధి పథకాల ను పల్లె పల్లెకు గడపగడపకు తీసుకువెళ్లాలని వారు పేర్కొన్నారు. మునుముందు బిజెపి పార్టీ చేపట్టే కార్యక్రమాలను దిగ్విజయించాలని కార్యకర్తలకు సూచించారు. యోగా డే, డాక్టర్ శ్యాం ప్రసాద్ బలి ధాన్ దివాస్, పర్యావరణ పరిరక్షణ దినోత్సవం, మొక్కలు నాటే కార్యక్రమంలో ప్రతి ఒక్క కార్యకర్త చురుకుగా పాల్గొనాలన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానము ఎప్పటికప్పుడు ఎండగాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం కార్యకర్తలు సిద్ధంగా ఉండాలన్నారు. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలలో మండలంలో సర్పంచ్ స్థానాలు ఎంపిటిసి స్థానాలు అత్యధికంగా గెలిపించుకునేందుకు కార్యకర్తలతో సిద్ధంగాఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో శివర్ల రమేష్ యాదవ్, కుక్కపు రామకృష్ణ , ఏ అనిత, మండల ప్రధాన కార్యదర్శులు వెన్నం శేఖర్, గొడుగు శ్రీనివాస్, కోశాధికారి ఉన్న లావణ్య, భీమేశ్వర్, బొడ్డు మహేష్, కట్ట సైదులు, వనం శేషు ఏర్పులగిరి, గజ్జి అభినవ్,పి రాజు,మోర వెంకట రమణ, కే శ్రీను, ఎం మల్లేష్, కిరణ్, వెంకటయ్య పాల్గొన్నారు.

## బిజెపి నూతన కమిటీ నియామకం




**తుర్కపల్లి, జూన్ 07,మన సాక్షి :**

తుర్కపల్లి మండలం భారతీయ జనతా పార్టీ మండల నూతన కమిటీని శనివారం మండల పార్టీ అధ్యక్షుడు మేకల శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో నియమించారు. ఈ సందర్భంగా నూతనంగా నియమించిన కమిటీ సభ్యులకు జిల్లా అధ్యక్షుడు ఊట్కూరి అశోక్ గౌడ్ నియామక పత్రాలను అందజేశారు.మండల ఉపాధ్యక్షులుగా ఆకుల భాస్కర్, ఆకుల శ్రీను, వాకుడోత్ సాయికుమార్ నాయక్, తాటికొండ నరసింహులు, మండల ప్రధాన కార్యదర్శులు ఏడుముల ఆంజనేయులు, బినారం కనకయ్య, కార్యదర్శులు పోలబోయిన మహేష్, గోనె విజయ్, ,వజ్రోజు బాలకృష్ణ,గుగులత్ కరుణ, నరసింహ నాయక్ , కోశాధికారిగా కోట భాగ్యలక్ష్మి విజయ్, నియమించారు.

## పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలి

**చిట్యాల,జూన్ 07,మన సాక్షి:**



చిట్యాల పట్టణ కేంద్రంలో బిజెపి పట్టణ అధ్యక్షులు గుండాల నరేష్ గౌడ్ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టడం జరిగింది.ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కాసం వెంకటేశ్వర్లు మొక్కలు నాటి అనంతరం కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగిస్తూ నరేంద్ర మోడీ విజయవంతంగా 11 సంవత్సరాల పరిపాలనలో అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపడుతూ భారతదేశాన్ని ప్రపంచంలో అభివృద్ధి చెందిన దేశాలకు దీటుగా అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్న సందర్భంగా 11 సంవత్సరాల గుర్తుగా ప్రతి బూత్ లో ప్రతి మండల పట్టణ కేంద్రాల్లో బిజెపి నాయకులు కార్యకర్తలు 11 మొక్కలు నాటాలని మోడీ పిలుపుమేరకు ప్రపంచ పర్యావరణాన్ని పరిరక్షించాలని పిలుపునివ్వడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో బిజెపి నాయకులు మాస శ్రీనివాస్ చికిలం మెట్ల అశోక్ బుడిగే అశోక్ పొట్లపల్లి నర్సింహా గౌడ్ బండ మధుకర్ రెడ్డి పల్స శ్రీనివాస్ పబ్బు వెంకన్న చిన్నిని జాని శుభాష్ గౌడ్ నడింపల్లి శ్రీను మునుకుంట్ల గణేష్ కందుకూరి నవీన్ జయరాపు రామకృష్ణ బానుక ఉదయ్ కడింగి నాగారాజు నల్ల మల్లారెడ్డి ముక్కముల పరమేష్ దామరోజు నాగరాజు చిట్యాల రామన్నపేట మండల నార్కట్పల్లి కట్టంగూర్ నకిరేకల్ జిల్లా నాయకులు పట్టణ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబాలకు ఆర్థిక సహాయం



**చింతపల్లి,జూన్ 07,మన సాక్షి:**

రంగారెడ్డి జిల్లా యాచారం మండల పరిధిలోని మాల్ లో నిరుపేద కుటుంబాల ఆడపిల్లలకు వివాహ కానుకగా 50 వేల రూపాయలను యాచారం మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బట్టు శ్రీనివాస్ శనివారం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామంలోని గుడుగుంట్ల సునీత రమేష్ కుమార్తె పూజకు, గుడు గుంట్ల నిర్మల కుమార్ కుమార్తె కవితకు, గుడు గుంట్ల రాములు పద్మ కుమార్తె అశ్విని, వస్కుల అండా లు రాములు కుమార్తె శివ లీల, ముదిగొండ మంజుల రామచంద్రి కుమార్తె అనూష ల కు ఒక్కో కుటుంబానికి పదివేల రూపాయలు చొప్పున 50వేల రూపాయలను ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు సహాయం చేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చిన్నోళ్ల పద్మ జహంగీర్, గొల్లపల్లి వెంకటేష్, చిన్నోల వెంకటయ్య, మండల వికలాంగుల సంఘం అధ్యక్షులు దేరంగుల ఈశ్వర్, కప్పాటి యాదయ్య, గుడుగుంట్ల రాములు, గుడుగుంట కృష్ణ, గునుగుంట్ల కుమార్, చిన్నోళ్ల బుచ్చయ్య, కలకొండ పర్వతాలు, కంబాలపల్లి సాయిలు, రాములు, సోమయ్య,, కృష్ణయ్య, కొప్పుల వెంకటేష్, పెద్ద జంగయ్య, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## త్యాగానికి ప్రతీక బక్రీద్

### మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి



**సూర్యాపేట,జూన్ 07,మన సాక్షి:**

త్యాగానికి బక్రీద్ ప్రతీక అని,ఈద్ ఉల్ అజ్ పండుగ త్యాగ స్ఫూర్తిని, అత్యున్నత భక్తిని సూచిస్తుందని వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కొప్పుల వేణా రెడ్డి అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని భాషా నాయక్ తండ వద్ద గల ఈద్గాలో బక్రీద్ సందర్భంగా నమాజ్ చేసిన ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భాగస్వామ్యం, దానధర్మం, గౌరవం, అవసరమైన వారికి సాయం చేయడం ఈ పండుగ ఉద్దేశాలని పేర్కొన్నారు. శాంతి, ఐక్యతకు బక్రీద్ ప్రతీక అని చెప్పారు.దేవునిపై విశ్వాసంతో సన్మార్గంలో జీవనం సాగించాలని సందేశాన్ని ఇస్తుందని చెప్పారు. ఆయన వెంట అంజద్ అలీ, కక్కిరేణి శ్రీనివాస్, ధరావత్ వీరన్న నాయక్,అబ్దుల్ రహీం, చింతమల రమేష్,పందిరి మల్లేష్, సాజిత్,నిఖిల్, జావిద్,కరీం,చాంద్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## చమర్తి జగన్మోహన్ రాజుకి ఘన స్వాగతం



**రామసముద్రం,జూన్ 07,మన సాక్షి:**

అన్నమయ్య జిల్లా శనివారం ఒంటిమిట్ట మండలం కోన రాచపల్లి గ్రామస్తులు ఆహ్వానం మేరకు శ్రీ శ్రీ శ్రీ అభయాంజనేయ స్వామి వారి తృతీయ వార్షికోత్సవాలకు ముఖ్య అతిథిగా హాజరైన రాజంపేట పార్లమెంట్ ఇంచార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు కి గ్రామస్తులు బ్యాండ్ వాయిద్యాల మధ్య టపాసులు పేలుస్తూ ఘన స్వాగతం పలుకుతూ చమర్తికి మరియు తెలుగు తమ్ముళ్లకు దుశ్యాలువ కప్పి ఘనంగా సన్మానించిన కోన రాచ పల్లి గ్రామస్తులు అనంతరం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేయించి స్వామి వారి ఆశీర్వాదం తీసుకోవడం జరిగినది. అంతేకాకుండా ఆ గ్రామంలో ఏర్పాటు చేసిన జోడెద్దుల బండలాగుడు పోటీలను చమర్తి ప్రారంభించడం జరిగింది. అంతేకాకుండా ఏర్పాటు చేసిన బండలాగుడు పోటీలకు మొదటి బహుమతిగా రాజంపేట పార్లమెంట్ ఇంచార్జ్ చమర్తి జగన్మోహన్ రాజుగా 50,000 వేల రూపాయలు ప్రకటించడం జరిగినది. రెండవ బహుమతిగా గీతాంజలి విద్యాసంస్థల అధినేత గీతాంజలి రమణ 40,000,ఒంటిమిట్ట టిడిపి మండల అధ్యక్షుడు నరసింహారెడ్డి మరియు ఎస్వీ రమణ వారిరువురూ కలిపి మూడో బహుమతిగా 30,000 వేల రూపాయలు ప్రకటించడం జరిగినది.ఈ కార్యక్రమంలో ఒంటిమిట్ట టిడిపి మండల అధ్యక్షులు నరసింహారెడ్డి, గీతాంజలి రమణ,ఎస్ వి రమణ, బొబ్బిలి రాయుడు, నందలూరు క్లస్టర్ ఇంచార్జ్ పసుపులేటి ప్రవీణ్ కుమార్,రమణ, మాజీ సర్పంచ్ బాలి పోగు సుబ్బయ్య, మాజీ సర్పంచ్ భాష, ఎస్ మస్తాన్, ముద్దు కృష్ణారెడ్డి, దేవగిరి సుబ్బ నరసయ్య, సగినాల నరసింహులు, వెంకటరమణ, బన్నీ, సుబ్బా నాయుడు, మహేష్ నాయుడు, సుబ్రహ్మణ్యం నాయుడు, పరుశురాం నాయుడు,పలువురు టిడిపి ముఖ్య నాయకులు, మహిళలు, గ్రామస్తులు కార్యకర్తలు పాల్గొన్నారు .

## నకిలీ విత్తనాలు అమ్మే వారి పై పీడీ యాక్ట్ పెట్టాలి



**నడిగూడెం,జూన్ 07,మన సాక్షి:**

మండలంలో నకిలీ విత్తనాలు ఎరువులు అమ్మే వారిపై పిడి యాక్ట్ పెట్టాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ అన్నారు.మండల కేంద్రంలోని రైతు వేదికలో వ్యవసాయ అధికారులు కృషి విజ్ఞాన కేంద్రం గడ్డిపల్లి వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రైతు సదస్సులో బెల్లంకొండ సత్యనారాయణ మాట్లాడుతూ ప్రతి నెల రైతులకు వ్యవసాయ రంగంలో అవగాహన కల్పించి అధిక దిగుబడులు వచ్చే విధంగా శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారులు కృషి చేయాలని అన్నారు.

# రూ.6 కోట్ల నిధులతో శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయ అభివృద్ధి

## మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి





**కనగల్,జూన్ 07, మన సాక్షి:**

భక్తుల కొంగుబంగారంగా విరాజిల్లుతున్న దర్వేశిపురం (పర్వతగిరి) శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయాన్ని రూ. 6 కోట్ల నిధులతో అభివృద్ధి చేయనున్నట్టు రాష్ట్ర రోడ్లు - భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. అమ్మవారి ఆలయ బ్రహ్మోత్సవాలలో భాగంగా చివరి రోజు శనివారం పూజా కార్యక్రమాలలో పాల్గొని అమ్మవారి గర్భాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చకులు మంత్రికి పూర్ణకుంభంతో స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు. హోమగుండం వద్ద మంత్రి ప్రత్యేక పూజలు చేశారు. ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, సిరి సంపదలు ప్రసాదించాలని, అందరినీ చల్లగా చూడాలని శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లిని వేడుకున్నారు. అనంతరం ఆలయం వద్ద నూతనంగా నిర్మించిన అమ్మవారి పుట్ట మండపాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి మాట్లాడుతూ దినదినాభివృద్ధి చెందుతూ అమ్మవారి ఆలయం జిల్లాలోనే గ్రామదేవతల ఆలయాల్లో ప్రథమ స్థానంలో నిలిచిందన్నారు. పెరుగుతున్న భక్తుల సౌకర్యార్థం ఆలయాన్ని అభివృద్ధి చేసి మెరుగైన మౌలిక వసతులను కల్పించనున్నట్లు పేర్కొన్నారు. నిధులతో ప్రధాన ఆలయ అభివృద్ధితోపాటు కళ్యాణ మండపం అభివృద్ధి తదితర పనులను చేపట్టనున్నట్లు వివరించారు. రాష్ట్ర దేవాదాయ శాఖ చీఫ్ ఇంజనీర్ గారికి మాస్టర్ ప్లాన్ వారం రోజులు తయారు చేసి ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. మాస్టర్ ప్లాన్ పూర్తి కాగానే ఆలయ అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రితో శంకుస్థాపన చేయించినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇవ్వ జల్లేపల్లి జయరామయ్య, ఆలయ చైర్మన్ చీదేటి వెంకటరెడ్డి, ఆలయ ధర్మకర్తలు, అర్చకులు, సిబ్బంది, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలి

## సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి




**సూర్యాపేట,జూన్ 07,మన సాక్షి:**

జూన్10,11,12 తేదీలలో హుజూర్ నగర్ పట్టణ కేంద్రంలోని శ్రీలక్ష్మి ఫంక్షన్ హాల్ లో జరిగే సిపిఎం పార్టీ సూర్యాపేట జిల్లా స్థాయి రాజకీయ శిక్షణ తరగతులను విజయవంతం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మల్లు వెంకట నరసింహారెడ్డి భవన్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఉన్న పార్టీ జిల్లా కమిటీ సభ్యులకు, మండల కమిటీ సభ్యులకు మూడు రోజులపాటు రాజకీయ చైతన్యం కలిగించడం జరుగుతుందన్నారు. కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అనుసరిస్తూ ప్రజలపై పెనుబారం మోపుతుందన్నారు. ఆదివాసి హక్కుల కోసం పోరాడుతున్న మావోయిస్టులను హతం చేస్తుందన్నారు. చర్చలకు సిద్ధమని చెప్పిన వినకుండా నరమేధాన్ని చేస్తుందన్నారు. మరోపక్క పాకిస్తాన్ తో చర్చలు జరుపుతూ కాల్పుల విరమణ ప్రకటించిన కేంద్ర ప్రభుత్వం మరోపక్క ఈ దేశ పౌరులైన మావోయిస్టుల పై మారణ హోమం సృష్టిస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రం సిద్ధించి 10 సంవత్సరాలు అవుతున్న భౌగోళిక తెలంగాణగా మాత్రమే అవతరించిందన్నారు. విద్య, వైద్యం, ఉద్యోగాలు, ఉపాధి నేటికీ తెలంగాణ ప్రజలకు అందలేదన్నారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన అన్ని హామీలను నేటికీ అమలు చేయలేదని ఆరోపించారు. ఇచ్చిన హామీల అమలు కోసం ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ శిక్షణ తరగతులకు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ, కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం తదితరులు హాజరవుతున్నారని చెప్పారు. ఈ విలేకరుల సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులునెమ్మాది వెంకటేశ్వర్లు, కోలిశెట్టి యాదగిరిరావు, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టి పెళ్లి సైదులు, కోట గోపి పాల్గొన్నారు.

# బీమా యోజనను సద్వినియోగం చేసుకోవాలి



**శాలిగౌరారం,జూన్ 07,మన సాక్షి:**

ప్రధాన మంత్రి బీమా యోజనను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని శాలిగౌరారం మండలం పెర్కకొండారం గ్రామీణా బ్యాంక్ మేనేజర్ విగ్నేశ్వర్ రెడ్డి కోరారు.మండలంలోని పెర్క కొండారం గ్రామానికి చెందిన యామగాని మంజుల ఇటీవల అనారోగ్యంతో మరణించింది.భర్త లింగయ్య తెలంగాణ గ్రామీణ బ్యాంకు ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన పథకం ఇన్సూరెన్స్ చేశారు.నామిని యమగాని లింగయ్యకు రెండు లక్షల ఇన్సూరెన్స్ చెక్కును తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ విగ్నేశ్వర్ రెడ్డి పంపిణీ చేశారు.ప్రతి ఒక్క ఖాతాదారుడు తప్పనిసరిగా 18 సంవత్సరాల నుండి 50 సంవత్సరాలు ఉన్న వారు తప్పకుండా ఇన్సూరెన్స్ చేసు కోవాలని కుటుంబానికి ఎంతో కొంత ఆర్థిక భారం పడకుండా సహాయంగా ఉంటదని తప్పకుండా ప్రతి ఖాతాదారుడు ఇన్సూరెన్స్ చేసుకోవాలని బ్యాంకు మేనేజర్ విగ్నేశ్వర్ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమం లో బ్యాంకు మిత్ర వేముల ఆంజనేయులు, వి బి కే వేముల శైలజ, గజ్జి నర్మద,సంఘ బంధం అధ్యక్షురాలు చర్లపల్లి మంగమ్మ, గండమల్ల అరుణ, వాడపల్లి కలమ్మ,మారుపాక అనిత, ఖాతాదారులు పాల్గొన్నారు.

# కన్నుల పండువగా శ్రీ రేణుక ఎల్లమ్మకు బోనాలు



**కనగల్ జూన్ 07, మన సాక్షి:**

మండలంలోని దర్వేశిపురం (పర్వతగిరి) శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారి ఆలయ బ్రహ్మోత్సవాలలో భాగంగా శనివారం చివరి రోజు కన్నుల పండువగా దర్వేశిపురం, పర్వతగిరి గ్రామాల ప్రజలు అమ్మవారికి బోనాలు సమర్పించారు. ప్రత్యేకంగా అలంకరించిన బోనం కుండలను ఎత్తుకుని పూనకాలు ఊగుతూ డప్పు చప్పులతో అమ్మవారికి నైవేద్యంగా బోనం సమర్పించి సల్లగా చూడాలని వేడుకున్నారు. బోనం కుండలు ఎత్తుకొని ఆలయ ప్రదక్షిణలు చేసిన అనంతరం పరశురాముని గుడి వద్ద బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో జల్లేపల్లి జయరామయ్య, ఆలయ చైర్మన్ చీదేటి వెంకటరెడ్డి,అర్చకులు మల్లాచారి,శ్రవణ కుమారాచార్యులు, ఉమామహేశ్వర రావు, దామోదరరావు, నాగరాజు, శ్రీనివాస్, ఆలయ ధర్మకర్తలు, ఆలయ సీనియర్ అసిస్టెంట్ జినుకుంట్ల చంద్రయ్య, నాగేశ్వర రావు, జూనియర్ అసిస్టెంట్ కూసం ఉపేందర్ రెడ్డి, ఆంజనేయులు, నాయకులు కట్టెబోయిన నాగరాజు, నల్లబోతు శ్రీను, దేప నర్సిరెడ్డి, ఆలయ సిబ్బంది శ్రీకర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# పంటల సమగ్ర యాజమాన్యంపై అవగాహన




**నడిగూడెం,జూన్ 07,మన సాక్షి:**

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయ రంగంపై ప్రధాన దృష్టి సారించారని,అందుకు అనుగుణంగా వ్యవసాయ రంగంలో నూతన విధానం పై రైతు ముంగిటకే శాస్త్రవేత్తలను పంపించి సలహాలు, సూచనలు అందిస్తున్నారని ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ రైస్ రీసెర్చ్ రాజేంద్రనగర్, హైదరాబాద్ ప్రధాన శాస్త్రవేత్త డా.సతీష్ చౌహాన్ తెలిపారు. శనివారం మండలంలోని రైతువేదికలో మండల వ్యవసాయ అధికారి దేవప్రసాద్ అధ్యక్షతన నిర్వహించిన వికసిత్ కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ, కెవికె,గడ్డిపల్లి వారు ఖరీఫ్ సీజన్ ప్రారంభ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. కేవీకే శాస్త్రవేత్తలు సీ . హెచ్.నరేష్, శ్రీమతి సుగంధి మాట్లాడుతూ రైతులకు వరి, పత్తి, మిరప, పెసర పంటల సమగ్ర యాజమాన్య పద్ధతులు, భూసార పరీక్షల ప్రాము ఖ్యతను వివరించారు. సేంద్రియ వ్యవసాయ విధానాలు, సమగ్ర ఎరువుల యాజమాన్యంపై అవగాహన కల్పించారు. పశుగ్రాసంలోని రకాలు, పాల ఉత్పత్తి పెరగడానికి సూచనలు, చేపలు, కోళ్ల పెంపకంపైనా వివరించారు. నానో యూరియా, డీఏపీ వాడకం డ్రోన్ వినియోగంపై అవగాహన కలిగించారు.ఈ కార్యక్రమంలో కోదాడ వ్యవసాయ శాఖ సహాయ వ్యవసాయ సంచాలకులు శ్రీ. డి.యల్లయ్య, వ్యవసాయ అధికారి దేవప్రసాద్, వ్యవసాయ విస్తరణ అధికారులు పిచ్చయ్య, రేణుక, ఉపేందర్, ఇఫ్కో సంస్థ ప్రతినిధి, సిపిఎం మండల కార్యదర్శి బెల్లం సత్యనారాయణ, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు దున్న శ్రీనివాస్, అభ్యుదయ రైతులు, తదితరులు పాల్గొన్నారు..

# ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు



**చిట్యాల,జూన్ 07,మన సాక్షి :**

బక్రీద్ పండుగ సందర్భంగా చిట్యాల మండల కేంద్రంలో ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు.స్థానిక ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేసిన మైనార్టీ సోదరులను సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ మరియు బృందంతో కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మండల నాయకులు ఐతరాజు యాదయ్య జిట్టా స్వామి గోధుమ గడ్డ మల్లారెడ్డి మైనార్టీ నాయకులు ఎండి గౌస్ అప్సర్ మోహిన్ జహంగీర్ కాజా సలీం తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలను సద్వినియోగం చేసుకోవాలి

**వేములపల్లి,జూన్ 07, మన సాక్షి:**



ప్రభుత్వ పాఠశాలలను సద్వినియోగం చేసుకోవాలని ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు వాణి కోరారు. శనివారం మండలంలోని రావులపెంట గ్రామంలో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలోనే కార్పొరేట్ పాఠశాలలు దీటుగా విద్యను అందిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులకు ప్రభుత్వం నుంచి పాఠ్య పుస్తకాలు, దుస్తులు ఉచితంగా అందించడం జరుగుతుందని అన్నారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పథకం ద్వారా ఉచిత భోజనం అందిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో చదువుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఉపాధ్యాయురాలు వీరలక్ష్మి, ఉపాధ్యాయ,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ కూలీల వద్ద బడిబాట

**మిర్యాలగూడ,జూన్ 07, మన సాక్షి:**



మండలంలోని ఉట్లపల్లి గ్రామంలో బడిబాట కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు మంగ్యా నాయక్, ఉపాధ్యాయ బృందం గ్రామస్తులకు పలు రకాలుగా ప్రభుత్వ పాఠశాల బలోపేతం కోసం అవగాహన కల్పిస్తున్నారు. శనివారం రోజు ఉపాధి హామీ పథకం క్రింద కరువు పనులు చేస్తున్న గ్రామ ప్రజల వద్దకు వెళ్లి ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయుటకు మరియు ప్రభుత్వం విద్యార్థులకు ప్రభుత్ పాఠశాలల్లో కల్పిస్తున్న సదుపాయాలను గురించి అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మంగ్యానాయక్ మాట్లాడుతూ... ప్రైవేట్ పాఠశాలకు మించి పలు రకాల సదుపాయాలు ఉన్నా కూడా పేదలు స్తోమతకు మించి కార్పొరేట్ పాఠశాలకు తమ పిల్లలను పంపిస్తూ ఆర్థికంగా ఇబ్బందుల పాలు అవుతున్నారని అన్నారు. తల్లితండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలకు పంపిస్తూ వారి వ్యక్తిగత నైతిక, విద్యా విధానం, నడవడికపై భాగంగా కనీసం నెలకు ఒకసారి పాఠశాలను సందర్శించి, తమ విద్యార్థుల బాగోగులను తెలుసుకోవడం ద్వారా ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల్లో క్రమశిక్షణ, విద్యా విధానం, నైతిక విలువలు, నైపుణ్యాలను మెరుగుపరుచుకోవడంతో పాటుగా, ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసిన వారు అవుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్.పి.హెచ్.ఎస్ ఉట్లపల్లి పాఠశాల ఉపాధ్యాయ బృందము ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయ బృంధం, అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ కవిత,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.


# మహిళ ప్రాణాలు కాపాడిన పోలీసులు

**మిర్యాలగూడ, జూన్ 07, మన సాక్షి:**

రైల్వే ట్రాక్ పై ఆత్మహత్యకు యత్నించిన ఓ మహిళను పోలీసులు రక్షించారు. మిర్యాలగూడ పట్టణానికి చెందిన శ్రీలత (25) రైల్వే ట్రాక్పై ఆత్మహత్యకు యత్నిస్తుండగా ఓ వ్యక్తి డయల్ 100కు కాల్ చేశారు. వెంటనే స్పందించిన టూ టౌన్ పోలీస్ సిబ్బంది ధనుంజయ, నాగరాజు ఘటనా స్థలానికి చేరుకుని మహిళను రక్షించారు. మహిళను సురక్షితంగా కాపాడి పోలీస్ స్టేషన్ కు తీసుకువచ్చి సీఐ సోమ నరసయ్య వద్ద కౌన్సిలింగ్ ఇప్పించి కుటుంబ సభ్యులకు అప్పగించారు. సకాలంలో స్పందించిన మహిళా ప్రాణాలు కాపాడి కానిస్టేబుల్ లను డీఎస్పీ రాజశేఖర్ రాజు అభినందించినట్టు సీఐ తెలిపారు.

# త్యాగానికి ప్రతీక బక్రీద్...!

## ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు



**కంగ్టి, జూన్, 07, మన సాక్షి :**

సంగారెడ్డి జిల్లా కంగ్టి మండల పరిధిలోని తడ్కల్,కంగ్టి,దెగుల్ వాడి,గ్రామాల్లో శనివారం ఈద్గాహ్ వద్ద ఈద్-ఉల్-అజహ్( బక్రీద్ ) పర్వదినం సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఇమామ్ నయ్యర్ ఆజం మాట్లాడుతూ ఇబ్రహీంకు పెళ్లి అయినా చాలా ఏండ్ల వరకు సంతానం కలుగలేదు.ఒక రోజు అల్లాను సంతానాన్ని ఇవ్వమని కోరుతాడు అల్లా కరుణతో ఓకుమారుడు జన్మిస్తాడు అతనికి ఇస్మాయిల్,అని నామకరణం చేస్తాడు చాలా సంవత్సరాల తరువాత జన్మించడంతో అల్లారుముద్దుగా పెంచుకుంటాడు ఇబ్రహీంను అల్లా తమపట్ల ఉన్న విశ్వాసాన్ని పరీక్షిం చదల్చుకున్న అల్లా వరుసగా మూడు రోజులు అతనికి కలలోకి వస్తాడు తన ముద్దుల కుమారుడు ఇస్మాయిల్ ని బలివ్వాలని సందేశాన్ని కలలో వినిపిస్తాడు ఇబ్రహీం విన్న విషయాలని అతని భార్య, కుమారుడికి తెలియవేస్తాడు దీంతో అల్లా కోసం తన తండ్రి తీసుకున్న నిర్ణయానికి దైవ భక్తుడైన ఇస్మాయిల్ సంతోషంగా ప్రాణ త్యాగానికి సిద్ధమవుతాడు దీంతో అల్లా దైవవాణి ద్వారా ఇబ్రహీం ఇది నిన్ను పరీక్షించడానికి మాత్రమే నా పరీక్షలో నీవు గెలిచావు నీకుమారుడికి బదులు ఓ జీవాన్ని (గొర్రె)ను బలివ్వాలని కోరతాడు ఆ రోజు నుంచే ఆనవాయితీగా బక్రీద్ పండుగ రోజు ఖుర్బానీగా జంతువును బలి ఇస్తారు అని అన్నారు.బక్రీద్ వేడుకలకు కంగ్టి సిఐ చంద్రశేఖర్ రెడ్డి, ఎస్ఐ దుర్గారెడ్డి,తమ సిబ్బందితో ప్రత్యేక బందోబస్తు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మైనార్టీ అధ్యక్షులు డాక్టర్ హమీద్, మాజీ కోఆప్షన్ సభ్యులు ఖాదర్, అహమ్మద్, షబ్బీర్ సాబ్, రహీం టీచర్, శంశోద్దీన్ టీచర్,జలిల్ రుస్తుం, భగవాన్ బాబు సాబ్, డాక్టర్ సత్తార్ సబ్, అలీమ్ సాబ్, హమీద్, రుస్తుం చాంద్ సాబ్, ఇబ్రహీం, మస్తాన్ సాబ్, గౌస్, భగవాన్ పాషా, మైనార్టీ యువజన సంఘం సభ్యులు చుట్టుపక్కల గ్రామాల ముస్లిం సోదరులు గ్రామ ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

# త్యాగాలకు ప్రతీక బక్రీద్ పండుగ: మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి







**నల్లగొండ, జూన్ 07,మన సాక్షి:**

త్యాగాలకు ప్రతీక బక్రీద్ అని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. బక్రీద్ పండుగ సందర్భంగా శనివారం ఆయన నల్గొండ జిల్లా మునుగోడు రోడ్డులో ఉన్న ఈద్గా వద్ద ముస్లింలు నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనలలో పాల్గొన్న ముస్లింలను కలుసుకొని, రాష్ట్ర, జిల్లా ముస్లిం ప్రజలకు బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులతో మంత్రి మాట్లాడుతూ.. ప్రపంచ వ్యాప్తంగా బక్రీద్, రంజాన్ పండుగలను ముస్లిం సోదరులు పెద్ద ఎత్తున జరుపుకొంటారని , ఈ రెండు పండుగలు త్యాగాలకు ప్రతీకగా నిర్వహించుకోవడం మనం చూస్తున్నామని అన్నారు. బక్రీద్ సందర్భంగా అందరూ బాగుండాలని ఆయన అల్లాను ప్రార్థించారు.

దేశంలోని పరిణామాలను గమనిస్తూ మతసామరస్యం పాటిస్తూ సెక్యులర్ భావాన్ని కాపాడుకుంటూ రాష్ట్ర ,జిల్లా ప్రజలు ముందుకు వెళ్లాలన్నారు. తాము ముస్లిం మైనారిటీ ప్రజల సంక్షేమానికై మొదటినుండి కృషి చేస్తున్నామని, దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ముస్లింలకు 4 శాతం రిజర్వేషన్ ను కొట్లాడి కల్పించడం జరిగిందని, ఇప్పటికీ అది కొనసాగుతున్నదని అన్నారు. పేద ముస్లిం మైనారిటీ ప్రజల అభివృద్ధికి ఉపాధి, ఉద్యోగ రంగాలలో అవకాశాలు కల్పిస్తున్నామని, వారి సొంత కాళ్లపై వారు నిలబడే విధంగా చిన్న చిన్న వ్యాపారాలు నిర్వహించుకోవడంతో పాటు, వ్యాపార రంగంలో రాణించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని, అంతేకాక పేద ముస్లింలకు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించే కార్యక్రమాన్ని చేపట్టామని, ఏ ఇబ్బంది ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలని ,మునుగోడు రోడ్ లో ఉన్న ఈద్గాను దశలవారీగా, అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తున్నామని, ప్రతి పేదవాడికి అండగా నిలుస్తామని ఆయన తెలిపారు. నల్గొండ పట్టణంలో 34 కోట్ల రూపాయలతో స్కిల్ డెవలప్మెంట్ కేంద్రాన్ని నిర్మిస్తున్నామని, త్వరలోనే రాష్ట్ర ముఖ్యమంత్రి చేతులమీదుగా దీనిని ప్రారంభించుకోబోతున్నామని,ఈ కేంద్రం ద్వారా మహిళలు టైలరింగ్ తో పాటు, ఎంబ్రాయిడరీ తదితర అన్ని రకాల నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలని, మహిళలు, పేద వారు సొంతంగా అభివృద్ధి చెందే విధంగా కృషి చేస్తామని అన్నారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్, ఆర్ డి ఓ వై.అశోక్ రెడ్డి, స్థానిక తహసిల్దార్ హరిబాబు, మార్కెట్ కమిటీ చైర్మన్ జూపూడి రమేష్ ,మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, ముస్లిం మత పెద్ద హాఫీసుద్దీన్, తదితరులు ఉన్నారు

# బక్రీద్ పండుగ త్యాగం భక్తి విశ్వాసానికి ప్రతీక





**రామసముద్రం,జూన్ 07,మన సాక్షి:**

అన్నమయ్య జిల్లా రామసముద్రం మండల కేంద్రంలోని ముస్లిం సోదరులు బక్రీద్ పండుగను శనివారం ఘనంగా జరుపుకున్నారు. మండలం లోని తిరుమలరెడ్డిపల్లె చెంబకూరు, నడింపల్లె గొల్లపల్లె,ఊలపాడు, కేసీ పల్లె, వనగాని పల్లె,గ్రామ ల్లోని ముస్లిం సోదరులు ఘనంగా బక్రీద్ పండుగను ఘనంగా నిర్వహించారు. బక్రీద్ ను పురస్కరించుకుని ఈద్గా వద్ద ముస్లిం సోదరులు ప్రార్థనల్లో పాల్గొన్నారు. దిగువపేట మసీద్ నుండిచెక్ పోస్ట్ మీదుగా ఈద్గా వరకు ర్యాలీ గా వెళ్లి ప్రార్థన లు చేశారు.

అనంతరం మతపెద్దలు ముత్తవల్లి సిరాజ్ భాష ముస్లిం పెద్దలు మాట్లాడుతూ బక్రీద్ పండుగ త్యాగానికి ప్రతీక అని ముస్లిం లు పేదలపట్ల జాతి, దయకలిగి ఉండటమే ఈపండుగ సందేశమన్నారు. హిందూ ముస్లిం సోదరలకు ముందుగా బక్రీద్ శుభాకాంక్షలు తెలుపుతూ హిందూ ముస్లిం సోదర బావంతో మెలగాలని ఈ సంవత్సరం వర్షాలు బాగా పడి రైతులు సుఖశాంతులతో ఉండాలని ఆ అల్లాను వేడుకున్నట్లు తెలిపారు. మతగురువులు ప్రత్యేక ప్రార్థన లు నిర్వహించారు. అనంతరం ముస్లిం సోదరులు పరస్పరం ఒకరినొకరు ఆలింగనం చేసుకోని బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. పండుగ నేపథ్యంలో ఎలాంటి ఆటంకాలు జరగకుండా ఈద్గా వద్ద ఎస్సై జి. రవికుమార్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది లోకేష్,కిరణ్ కుమార్,కిరణ్ యాదవ్ విధులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మత గురువులు ముత్వల్లిసిరాజ్ బాషా,మహబూబ్ బాషా,అన్సర్ బాషా, మైనారిటీ నాయకులు సందూరి సర్దార్ బాషా,బాబా సాబ్ (తారక్ )పోలీస్ రియాజ్,టీచర్ షరీఫ్,అలీషా,చెంబకూరు షంషీ ర్,మున్వర్ సాబ్, మక్తియర్ ఉబేద్,ప్యారాజాన్ ,సయ్యద్,చాంద్ బాషా ముబారక్,బాబా,ఫ్రూట్స్ ఉస్మాన్,చాను షాబుద్దీన్,కరిముల్లా, మస్తాన్ వల్లి, వైస్ సర్పంచ్ టపాల మస్తాన్, హైదర్ సాబ్ ,జబీఉల్లా ఇమ్రాన్,నవీం,బాబా,మాలిక్,నంభాన్ మస్తాన్,ముబారక్ సలీం జబీ,రఫీ,మస్తాన్ వల్లి,బాబు, జావిద్, హమీద్,రహంతుల్లా, జావెద్,ఫర్ట్ లైజర్ రియాజ్, మతపెద్దలు మైనారిటీ సోదరలు తదితరులు పాల్గొన్నారు. తిరుమలరెడ్డిపల్లె అన్సర్ బాషా, ముత్వల్లి సర్దార్ బాషా మాట్లాడుతూ అల్లా మీకు శాంతి, శ్రేయస్సును ప్రసాధించాలని అందరి జీవితాల్లో వెలుగులు నింపాలని అందరూ సుఖ సంతోషాలతో జీవించాలని పాడి పంటలు బాగా పండాలని రైతులు,వ్యాపారస్థులు అల్లా దయ, దేవుడు దయ ఉండాలన్నారు.

# కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ



**మిర్యాలగూడ,జూన్ 07, మన సాక్షి:**

మిర్యాలగూడ పట్టణంలోని 25వ వార్డుకు చెందిన బుసిరెడ్డి రమేష్ రెడ్డి-సువర్ణ దంపతులకు కుమార్తె స్వప్నకు మంజూరైన రూ: ఒక లక్ష 16 వేల రూపాయల కళ్యాణ లక్ష్మి చెక్కును శనివారం ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో 25వ వార్డు ఇన్చార్జి గోదాల జానకి రామ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు చిలుకూరి బాలు, పట్టణ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ దేశిడి శేఖర్ రెడ్డి, కొమ్ము శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ నాయకులు షేక్ అజారుద్దీన్, లక్ష్మణ్, శ్రీనివాస్, రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలం




**వేములపల్లి,జూన్ 07, మన సాక్షి:**

భారతీయ జనతా పార్టీ వేములపల్లి మండల కార్యవర్గ సమావేశం మండల అధ్యక్షులు పెదమాం భరత్ అధ్యక్షతనలో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా బిజెపి కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు గడ్డం వెంకట్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 11 సంవత్సరాల పరిపాల సందర్భంగా మండల కేంద్రంలో మొక్కలు నాటారు. అనంతరం మండల పార్టీ కార్యాలయంలో పార్టీ కార్యకర్తలు నాయకులను ఉద్దేశించి మాట్లాడుతూ వ్యక్తుల కన్నా దేశం గొప్పది అని చెప్పే పార్టీ భారతీయ జనతా పార్టీ అని అలాంటి పార్టీ దేశంలో మరేది లేదన్నారు.. దేశభద్రతా, దేశ ప్రజల రక్షణ విషయంలో ప్రధానమంత్రి మోడీ ఎక్కడ రాజీ పడడం లేదు... సర్జికల్ స్ట్రైక్ ఆపరేషన్ సింధూరం లాంటి సంఘటనలు దానికి నిదర్శనం అని బీజేపీ ప్రభుత్వంలోకీ అధికారం లోకి వచ్చిన తర్వాత ఆయుధాలను దిగుమతి చేసుకున్న దేశం నేడు ఆయుధాలను ఎగుమతి చేసే స్థాయికి చేరుకుంది. అని మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మోడీ అధికారులకు వచ్చిన తర్వాత 11వ స్థానంలోని ఆర్థిక వ్యవస్థను 4వ స్థానం చేర్చిన ఘనత నరేంద్ర మోడీని రామగుండం ఎరువుల కర్మాగారాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తిరిగి ప్రారంభించి ప్రజలకు అంకితం చేశారు. ప్రతి సంవత్సరం రైతులకు మద్దతు ధరను కేంద్ర ప్రభుత్వం పెంచుతుంది... రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా అన్ని రంగాల్లో విఫలమైంది.. 6 గ్యారంటీల అమలను కాంగ్రెస్ మరిచిపోయింది.. కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు ఇస్తాం ఇస్తాం అంటూ ప్రజలను మభ్యపెడుతున్నారు.. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి ప్రత్యామ్యాయం భారతీయ జనతా పార్టీ మాత్రమే అని పార్లమెంట్ ఎన్నికలతో రుజువైంది.. వచ్చే ఎన్నికలలో తెలంగాణలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వచ్చి తీరుతుంది వారు మాట్లాడారు ఈ కార్యక్రమంలో బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ సజ్జల నాగిరెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు చిర్ర సాంబమూర్తి కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకులు చల్లమల్ల సీతారాం రెడ్డి,జవ్వాజి సత్యనారాయణ,మండల పార్టీ నాయకులు నిమ్మల జానారెడ్డి, లేకి రెడ్డి ప్రసాద్ రెడ్డి, మాతంగి ప్రభాకర్, జర్రిపోతుల శోభన్ బాబు, బూత్ అధ్యక్షులు మధు, మహేష్, చిర్ర లక్ష్మి, రామ్ రెడ్డి,సతీష్, మహేందర్, లచ్చయ్య, రాములు పాల్గొన్నారు.

# ఉక్కు పరిశ్రమల ఏర్పాటుతోనే భవిష్యత్

## ఉద్యోగ,ఉపాధి రంగాలను ప్రోత్సహించాలి

**కడప,జూన్7:** దేశంలో పరిశ్రమలు స్థాపించి నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడం ముఖ్యం. అలాగే ఈ విషయంలో కొంత నష్టం లేదా కష్టం కలిగిన యువతకు ఉపాధి లక్ష్యంగా ముందుకు సాగాలి. అంతేగానీ వీటి ఏర్పాటు సాధ్యం కాదనుకుంటే దేశంలో లక్షలాదిగా ఉన్న నిరుద్యోగ యువతకు ఉపాధి దక్కదు. కడప, బయ్యారం ఉక్కు కర్మాగారాల ఏర్పాటు సాధ్యం కాదని పక్కన పెట్టరాదు. అలాగే స్థానకంగా లభ్యమవుతున్న ముడిసరుకుని విదేశాలకు తరలిస్తున్న తీరును అడ్డుకునేలా లేదు. కడప, బయ్యారం ఉక్కు కర్మాగారాల ఏర్పాటు సాధ్యం కాదంటూ సెయిల్ గతంలో నివేదిక ఇచ్చినా..దేశం కోసం వీటిని నిర్మించాల్సిందే. కేందప్రభుత్వ దగా స్పష్టమవుతోంది. ఈ అంశంపై ఇరు రాష్ట్ర ప్రభుత్వాలు, ఆర్ఐఎన్ఎల్, ఎంఎంటిసి, మెకాన్ సంస్థల ప్రతినిధులతో ఒక టాస్క్‌ఫోర్స్‌ను 2016 అక్టోబర్‌లో నియమించారు. అనంతపురం, కడప, కర్నూలు జిల్లాల్లో అపారమైన ఇనుప ఖనిజ నిల్వలున్నాయనీ, అనంతపురం గనుల ఖనిజం నాణ్యత ఎక్కువనీ మెకాన్ సంస్థ నిర్ధారించింది. కడప ఉక్కు కర్మాగారానికి ఆ ఖనిజ నిక్షేపాలను కేటాయిస్తామని రాష్ట్ర ప్రభుత్వం సంసిద్ధతనూ తెలిపింది. వీటన్నిటి ఆధారంగా కడప ఉక్కు కర్మాగార ఏర్పాటు సాధ్యమేనని మెకాన్ సంస్థ సమర్పించిన ప్రాథమిక నివేదికలో పేర్కొంది. ఇలాంటి విషయాల్లో కాలయాపన చేసి చేతులెత్తేయడం ద్వారా బృహత్తర లక్ష్యాన్ని దెబ్బతీయడం కాక మరోటి కాదు. ఇలా చేయడం ద్వారా నిరుద్యోగ యువతకు ఉన్న అవకాశాలను దెబ్బతీయడం తప్ప మరోటి కాదు. కడప ఉక్కు విషయంలో మోసాన్ని రాష్ట్ర ప్రజలు ముక్త కంఠంతో నిరసించాలి. మెకాన్ సంస్థ సమర్పించిన ప్రాథమిక నివేదికను గురించి ప్రస్తావించలేదంటేనే కడప ఉక్కుపట్ల కేంద్రం ఎంత ప్రతికూలంగా వుందో స్పష్టమవుతోంది.. రైల్వే జోన్ ఏర్పాటుపైనా ఎన్‌డిఎ ప్రభుత్వం దోబూచులాడింది. గిరిజన విశ్వవిద్యాలయ స్థాపనలో కాలయాపన చేసింది. ఉద్దేశపూర్వకంగానే జాప్యం చేస్తోంది. వెనుకబడిన రాయలసీమ, ఉత్తరాంధ్ర జిల్లాలకు ప్రత్యేక నిధులు మూడేళ్లు మాత్రమే ఇచ్చి, తర్వాత నిలిపివేసింది. పోర్టు ఏర్పాటుకూ తిలోదకాలిచ్చింది.

# బంగారం ధరల దోబూచులాట

## స్వల్పంగా తగ్గిన ధరలు

న్యూఢిల్లీ,జూన్7(ఆర్ఎన్ఎ): బంగారం ధరలు అటుఇటుగా లక్ష దగ్గర దోబూచులాడుతున్నాయి. కొనుగోళ్లు భారీగా పడిపోయాయని అంచనాలు ఉన్నా ధరల్లో మాత్రం తగ్గుదల కానరావడం లేదు. బంగారం భారత దేశ సంస్కృతిలో ఓ భాగం. మిగిలిన దేశాలతో పోల్చుకుంటే భారత్‌లోనే బంగారం వాడకం అధికంగా ఉంటుంది. మరీ ముఖ్యంగా ఆడవాళ్లు బంగారం వైపు ఎక్కువ మొగ్గుచూపుతూ ఉంటారు. అన్ని శుభకార్యాల్లో బంగారానికి పెద్దపీట వేస్తారు. ఏ పని చేసినా బంగారంతో ముడిపడి ఉంటుంది. అలాంటి బంగారం ధరలు గత కొన్ని రోజులనుంచి చుక్కలు చూపిస్తున్నాయి. 24 క్యారెట్ల స్వచ్ఛమైన బంగారం ధర మళ్లీ లక్ష దగ్గరకు చేరింది. బంగారం కొనాలనుకునే వారికి షాక్ ఇచ్చింది. అయితే, గత కొన్ని రోజుల నుంచి వరుసగా పెరుగుతూ పోతున్న బంగారం ధరలు శనివారం స్వల్పంగా తగ్గాయి. హైదరాబాద్ నగరంలో నిన్న 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర 91,300 రూపాయల దగ్గర..10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర 99,600 రూపాయల దగ్గర.. 10 గ్రాముల 18 క్యారెట్ల బంగారం ధర 74,700 రూపాయల దగ్గర ట్రేడ్ అయింది. నిన్నటితో పోల్చుకుంటే పది గ్రాముల బంగారంపై.. గ్రాముకు ఒక రూపాయి చొప్పున 10 రూపాయలు తగ్గింది. 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర 99,590 రూపాయల దగ్గర.. 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర 91,290 రూపాయల దగ్గర.. 10 గ్రాముల 18 క్యారెట్ల బంగారం ధర .. 74,690 రూపాయల దగ్గర ట్రేడ్ అవుతోంది. ?మే నెల చివరి వారం వరకు వెండి ధరలు ప్రతీ రోజు ఎంతో కొంత తగ్గుతూ వచ్చాయి. కానీ, జూన్ ప్రారంభం నుంచి వెండి ధరలు పెరుగుతున్నాయే తప్ప తగ్గటం లేదు.

# ఎన్‌డిఎ పక్షాలు మోడీ భజన మానాలి

ఎన్‌డిఎ పక్షంలో ఉన్న ఆయా పార్టీల నేతలు అధికారం కోసం కాకుండా దేశ హితం కోసం పనిచేయాలి. సమస్యలను దేవం ముందు ఉంచాలి. వాటి పరిష్కారానికి ఒత్తిడి తేవాలి. ప్రధానంగా నిరుద్యోగం, ఉపాధి రంగాలు క్షీణంచాయి. గత పదేళ్ల మోడీ అధికారం వేరు. ఇప్పుడు మోడీ అధికారంలోకి వచ్చి ఏడాది కావస్తోంది. అది కూడా ఎన్‌డిఎ పక్షాల మద్దతుతో కొనసాగుతోంది. ఈ క్రమంలో చంద్రబాబు, నితీశ్ కుమార్లాంటి వారు సమర్థత కనబర్చాలి. జలవనరులు మొదలుకుని అనేక సమస్యలపై చర్చించాలి. ప్రజల ఆకాంక్షలను దృష్టిలో పెట్టుకుని ఎన్‌డిఎ పక్షాలు ఇక దేశం కోసం పనిచేయాల్సి ఉంది. ఏడాది కాలం గడిచింది. ఎన్‌డిఎ పక్షాలప్రభావం ఏమాత్రం లేదన్నది సుస్పష్టంగా కనిపిస్తోంది. కేవలం సొంత రాష్ట్రాల ప్రయోజనాలు కాకుండా దేశం కోసం ఆలోచన చేయాల్సిన బాధ్యత ఎన్‌డి పక్షాలపై ఉంది. కేవలం మోడీని పొగడ్తలతో ముంచెత్తకుండా ముందుకు సాగాలి. మోడీ పదేళ్ల కాలం పాలన ఒక ఎత్తు..ఈ ఐదేళ్ల కాలం మరో ఎత్తు అన్న విషయం గుర్తించి ముందుకు సాగాల్సి ఉంది. ఇందులో ఏడాది గడిచింది. ఇక మిఇలింది నాలుగేళ్ల కాలమే. ఇప్పుడే ఎన్‌డిఎ పక్షాలకు అధికారం వచ్చింది. ఉమ్మడిగా పాలించే అవకాశం చిక్కింది. ఈ క్రమంలో వీరంతా దేశం కోసం కఠిన పరిశ్రమ చేయాలి. దేశం ఎన్నో సమస్యలను, సవాళ్లను ఎదుర్కొంటోంది. అవేమీ పరిష్కరించ లేని సమస్యలు కాదు..అవన్నీ కూడా పరిష్కార యోగ్యంగా ఉన్నవే. కాకపోతే చిత్తశుద్ధి పెట్టి పనిచేయాల్సి ఉంది. ప్రధానంగా ఎన్‌డిఎ పక్షాలు ముందుగా దేశం ముందున్న సమస్యలపై చర్చ చేయాలి. తమతమ రాష్ట్రాల్లో క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రజల ఆకాంక్షలను తెలుసు కోవాలి. వాటిని ఎన్‌డిఎ వేదికపై పెట్టి చర్చించాలి. ముందుగా ప్రజలు తమంతగా తాము ధైర్యంగా బతకగలిగే పరిస్థితులను తీసుకుని రావాలి. ఇందుకు సంకల్పం కూడా కావాలి. ఎన్నికల్లో గెలిచాం..మరో ఐదేళ్ల తరవాత గెలవడం ఎలా అన్న తరహాలో పథకాలతో పోటిపడుతూ పోతే ప్రజలు మరో పార్టీని ఆదరిస్తారని గుర్తించాలి. దేశీయంగా విమానయాన రంగం పూర్తిగా దెబ్బతింది. అనేక నగరాలకు నేరుగా వెళ్లేలా విమాన సర్వీసులను గుర్తించాలి. ప్రజలకు అందుబాటు ధరల్లో విమాన సౌకర్యం కలిగించేలా కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు ప్రణాళికలు సిద్దం చేయాలి. ఇక ప్రధానంగా ఉచిత పథకాలకు, తాయిలాలకు స్వస్తి పలకాలి. ప్రజలను బిచ్చగాళ్లుగా చేసే పథకాల రచనను మానాలి. ప్రజలు స్వయం శక్తితో బతికేలా చేయాలి. వండివార్చి పెడతామన్న రీతిలో డబ్బుల పందేరం చేసే పద్దతులను మానుకోవాలి. ప్రధానంగా విద్య,వైద్యరంగాలను బలోపేతం చేయాలి. ప్రతి ఒక్కరు సర్కార్ స్కూళ్ల వైపు చూసేలా చేయాలి. కార్పోరేట్ దోపిడీని అడ్డుకోవాలి. వైద్యరంగంలో కూడా విప్లవాత్మక మార్పులు తీసుకుని రావాలి. ప్రభుత్వ ఆస్పత్రులు కార్పోరేట్ ఆస్పత్రులను తలదన్నేలా పటిష్టం చేయాలి. ఇందుకు ఎంతైనా ఖర్చు చేయాలి. అలాగే ధరలను అదుపు చేసేందుకు కసతరత్తు చేయాలి. నిరుద్యోగ సమస్యను ప్రధాన అంశంగా తీసుకుని ముందుకు సాగాలి. అదేపనిగా ప్రభుత్వ సంస్థలను ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించే కుట్రలను అడ్డుకోవాలి. విశాఖస్టీల్ కావచ్చు..ఎల్ఐసి లాంటి సంస్థలను బలోపేతం చేస్తే కొంతయినా నిరుద్యోగ సమస్య తీరుతుందని గుర్తించాలి. కొత్తగా సంస్థలను తీసుకుని రావాలి. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లకు ప్రాధాన్యం ఇవ్వాలి. అవంతేగాకుండా సమస్యలు ఏవైనా పార్లమెంటులో చర్చ జరిగేలా చూడాలి. గత పదేళ్లలో ఏ అంశంలోనూ సమగ్ర చర్చ జరగలేదు. విపక్షాలను పురుగులకన్నా హీనంగా చూశారు. మాట్లాడితే సభనుంచి బయటకు పంపారు. ఈ తరహా పార్లమెంటరీ ప్రజాస్వామ్యం నుంచి బయటపడాలి. బీజేపీలో ఆత్మవిమర్శ వస్తుందని..ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకుంటారని.. ప్రజలకు మేలు జరుగుతుందని అంతా భావించేలా చేయాలి. బిజెపి అంటే ఇక్కడ మోడీ అని మాత్రమే గుర్తించాలి. మంచి చేసి ప్రజల మనసులు గెల్చుకోవడం ద్వారా ఎన్నికల్లో గెలవాలన్న భావన లేదా ఆలోచన స్థిరపడాలి. ధరలు తగ్గించడం, ముఖ్యంగా గ్యాస్, పెట్రో ధరలు తగ్గించడం, నిత్యావసరాల ధరలు తగ్గించడం, జిఎస్టీ భారాలపై కోతలు పెట్టడం, బ్యాంకుల వడ్డీ రేట్లు తగ్గించడం, నిరుద్యోగులకు ఉద్యోగాల కల్పన చేయడం వంటి విషయాల్లో ఆలోచన చేయడం వంటివి బిజెపి నేతల ఎజెండాలో ప్రధానం కావాలి. ఎన్‌డిఎ నేతల ఎజెండాలో ఇవి చేరాలి. వీటికోసం చంద్రబాబు,నితీశ్ తదితరులు పట్టుబట్టాలి. కేవలం బిజెపిని 240 సీట్లకే పరిమితం చేయడం ద్వారా ఎన్‌డిఎ నేతలకు పగ్గాలు అప్పగించారు. ఇప్పటికయినా బిజెపి అగ్రనాయకులుగా ఉన్న మోడీ, అమిత్ షా లు ఈ పరిణామాలను గుర్తించాలి. అన్ని పార్టీలకన్నా తాము భిన్నమని చెప్పుకుంటున్న బిజెపి ప్రజల కోణంలో పాలన చేయడం మొదలు పెట్టాలి. ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలపై చర్చ చేయాలి. ప్రజలకు నమ్మకం కలిగించాలి. ఇలాంటి సమయంలో బీజేపీ అగ్ర నాయకత్వం స్పీడ్ పెంచాలి. బీజేపీ ఆశించిన స్థాయిలో పరిస్థితులు కనిపించడం లేదన్నది నూటికినూరు శాతం నిజం. ఈ క్రమంలో బిజెపి తన ఎజెండాను మార్చుకోవాలి. ముందుగా ప్రజల ఆశాలు, ఆకాంక్షలను అర్థం చేసుకోవాలి. అందుకు తగిన ప్రణాళికతో ముందుకు సాగాలి. ఇకపోతే దేశంలో రాజకీయాల తీరు మారాలి. ఇంతకాలం దూకుడు ప్రదర్శించిన బిజెపి ఇప్పుడు దేశం కోసం దూకుడు ప్రదర్శించాలి. ఉమ్మడి పౌరస్మృతి రావాల్సిందే. విపక్షాలను తిట్టిపోస్తూ..అసలు సమస్యలను పక్కదారి పట్టించే రాజకీయాలను మానుకోవాలి.

# ఇందిరమ్మ ఇళ్లు.. ముందుగా ఈ జిల్లాల్లోనే..

తెలంగాణ: మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పట్టణ ప్రాంత నివాసాలపై ప్రత్యేక దృష్టి సారించారు. నిరుపేదల కోసం.. ఉన్నచోటే బహుళ అంతస్తుల ఆవాసాలు (%+%ం3) కట్టాలని నిర్ణయించారు. నాలుగు ఐటీడీఏల పరిధిలోని గిరిజనులకు 13,266 ఇళ్లు, అలాగే 16 ఎస్టీ నియోజకవర్గాలకు 8,750 గృహాలు అనుమతించారు. మొత్తంగా 22,016 ఆవాసాలు కేటాయించారు. దేశంలో ఏ ప్రభుత్వం కూడా నివాసానికి ఐదు లక్షల రూపాయలు ఖర్చు చేయదని గుర్తు చేస్తూ.. ఇది నిరంతర కార్యక్రమం అని ఆయన పేర్కొన్నారు.

తెలంగాణ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి.. రాష్ట్రంలోని నిరుపేదలకు ఆత్మగౌరవంతో కూడిన నివాసాలు కల్పించే దిశగా కీలక ప్రణాళికలను ఆవిష్కరించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో భాగంగా పట్టణ ప్రాంతాల్లోని పేదల గృహ నిర్మాణాలపై ప్రభుత్వం నిర్దిష్ట ప్రణాళికతో ముందుకు సాగుతోందని ఆయన వెల్లడించారు. గతంలో నిర్మించిన దూర ప్రాంతాల ఇళ్ల ఆక్రమణ సమస్యలను దృష్టిలో ఉంచుకొని.. ఇప్పుడు నివాసముంటున్న చోటే బహుళ అంతస్తుల గృహ సముదాయాలు నిర్మించాలని నిర్ణయించారు.

హైదరాబాద్‌తో పాటు వరంగల్, నిజామాబాద్, మహబూబ్‌నగర్, నల్గొండ, కరీంనగర్ వంటి ప్రధాన నగరాల్లోని మురికివాడల్లో ఈ వినూత్న గృహాలు రూపుదిద్దుకోనున్నాయి. ప్రారంభ దశలో హైదరాబాద్‌లోని 16 మురికివాడలను ఇందుకు ఎంపిక చేశారు. ఇది నిరుపేదలు తమ ఉపాధి అవకాశాలను కోల్పోకుండా, తాము అలవాటు పడిన పరిసరాల్లోనే నివసించేందుకు దోహదపడుతుంది.



అంతేకాకుండా... రాష్ట్రంలోని గిరిజన సోదరుల జీవన ప్రమాణాలను పెంపొందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోంది. భద్రాచలం, ఉట్నూరు, ఏటూరునాగారం, మున్ననూరు అనే నాలుగు ఐటీడీఏ (సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థ) ప్రాంతాల్లోని చెంచు, కొలం, తోటి, కొండరెడ్ల వంటి ప్రత్యేకించి వెనుకబడిన గిరిజన వర్గాలకు 13,266 ఆవాసాలను అనుమతించారు. దీంతో పాటు.. రాష్ట్రంలోని 16 షెడ్యూల్డ్ తెగల నియోజకవర్గాలకు 8,750 నివాసాలను కేటాయించారు. మొత్తంగా.. గిరిజన జాతులకు ఇప్పటివరకు 22,016 ఇందిరమ్మ గృహాలు మంజూరయ్యాయి. ఈ నివాసాల నిర్మాణాన్ని తక్షణమే ప్రారంభించేలా అర్హులను గుర్తించి, పనులు వేగవంతం చేయాలని అధికారులకు మంత్రి ఆదేశించారు.

గత పాలకుల నిర్లక్ష్యం వల్ల నిరుపేదలు సొంతింటి కలను నెరవేర్చుకోలేకపోయారని.. ప్రభుత్వం తమ ప్రజా ప్రభుత్వం లక్ష్యంగా ఈ పథకాన్ని చేపట్టిందని మంత్రి పొంగులేటి పునరుద్ఘాటించారు. దేశంలో ఏ రాష్ట్రమూ పేదల ఇంటికోసం ఐదు లక్షల రూపాయలు వెచ్చించట్లేదని గుర్తు చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ప్రతి ఒక్కరికీ ఆత్మగౌరవ నివాసాలను నిర్మించి ఇవ్వడమే తమ ప్రభుత్వ ధ్యేయమని స్పష్టం చేశారు. ఇందుకోసం రూ.22,500 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. ఈ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుం దని, అర్హులైన ప్రతి ఒక్కరికీ దశల వారీగా ఆవాసాలు లభిస్తాయని ఆయన భరోసా ఇచ్చారు.




## గాంధీలో అందుబాటులోకి అత్యాధునిక వైద్యం..

సికింద్రాబాద్: గాంధీ ఆస్పత్రిలో అత్యాధునిక వైద్య సేవలు అందుబాటులోకి వచ్చాయి. దీర్ఘకాలిక నొప్పులకు ఉపశమనం కలిగించే ఇంటర్వెన్షన్ ప్రొసీజర్స్‌ను ప్రారంభించారు. భుజం, కీళ్ల నొప్పులతో బాధపడుతున్న ముగ్గురు రోగులకు ఈ విధానంలో చికిత్స అందించారు. ఈ చికిత్సలో ఇంజెక్షన్లు మాత్రమే వాడతారని, శస్త్రచికిత్సలు ఉండవని వైద్యులు తెలిపారు. ప్రైవేటులో వేలకు వేలు ఖర్చయ్యే ఈ చికిత్సను గాంధీ ఆస్పత్రిలో ఉచితంగా అందిస్తున్నారు. ఓపీ విభాగంలో సోమవారం నుంచి శనివారం వరకు పెయిన్ క్లినిక్ సేవలు అందుబాటులో ఉంటాయి. మనలో చాలా మంది ఎవైనా చిన్నా, చితక అనారోగ్య సమస్యలు వస్తే.. మందు బిళ్లలు వేసుకునో.. లేదంటే స్థానికంగా ఉండే చిన్న చిన్న క్లినిక్‌లకు వెళ్లి వైద్యం చేయించుకుంటారు. సమస్య తీవ్రత ఎక్కువగా ఉంటే ప్రభుత్వాస్పత్రికి వెళ్తారు. చాలా తక్కువ మంది మాత్రమే ప్రైవేటు హస్పిటల్‌కు వెళుంటారు. తీవ్ర అనారోగ్య సమస్యలు అయితే ప్రభుత్వ పెద్దాస్పత్రులు అయిన గాంధీ, ఉస్మానియాకు వెళ్తుంటారు.

ఇక్కడ ఉచిత వైద్యం అందుబాటులో ఉంటుంది. కనుక.. హైదరాబాద్ నుంచే కాక జిల్లాలు, పొరుగు రాష్ట్రాల నుంచి కూడా రోగులు ఈ ఆస్పత్రులకు వచ్చి వైద్యం చేయించుకుంటారు. ఈ క్రమంలో గాంధీ ఆస్పత్రిలో మరో అత్యాధునిక వైద్యాన్ని అందుబాటులోకి తీసుకువచ్చారు. ఇకపై రోగులకు ఖరీదైన వైద్య సేవలన్ని ఫ్రీగా అందుబాటులోకి వస్తాయి అంటున్నారు. దీనివల్ల పేదవారికి వేల రూపాయలు ఆదా అవుతాయని అంటున్నారు. ఆ వివరాలు..

సికింద్రాబాద్, గాంధీ ఆస్పత్రిలో అత్యాధునిక వైద్య సేవలు అందుబాటులోకి వచ్చాయి. దీర్ఘకాలంగా బాధిస్తున్న నొప్పులకు చికిత్స చేసి త్వరగా ఉపశమనం కల్పించే ఇంటర్‌వెన్షన్ ప్రొసీడర్స్ వైద్య విధానం అమల్లోకి వచ్చింది. శుక్రవారం నాడు ఈ విధానంలో ముగ్గురు రోగులకు చికిత్స అందించారు. ఇటీవల గాంధీ ఆస్పత్రి అనస్తీషియా విభాగం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పెయిన్ క్లినిక్‌లో ఈ రోగులకు.. అత్యాధునిక ఇంటర్వెన్షన్ ప్రొసీడర్స్ ద్వారా చికిత్స అందించినట్లు గాంధీ సూపరింటెండెంట్ తెలిపారు. చికిత్సలో భాగంగా బాధితులకు అత్యాధునిక వైద్య యంత్రాలైన అల్ట్రాసౌండ్, రేడియోఫ్రీక్వెన్సీ మెషీన్ల ద్వారా వైద్యం అందించామని తెలిపారు. ప్రస్తుతం ఈ ముగ్గురు రోగులు కోలుకుంటున్నారని వెల్లడించారు.

ఈ ముగ్గురు రోగులు.. మూడు వేర్వేరు సమస్యలతో బాధపడుతున్నారని వైద్యులు వెల్లడించారు. వీరిలో ఒకరికి తీవ్రమైన భుజం నొప్పి కాగా, మరో ఇద్దరు గత కొన్నాళ్లుగా కీళ్ల నొప్పుల (క్రానిక్ నీ ఆర్థరైటీస్) సమస్యతో బాధపడుతున్నారని వైద్యులు తెలిపారు. ఇక శుక్రవారం నాడు ఈ ముగ్గురికి.. గాంధీ పెయిన్ క్లినిక్‌లో ఇంటర్‌వెన్షన్ ప్రొసీడర్స్ ద్వారా చికిత్స అందించామని వైద్యులు చెప్పుకొచ్చారు. ఈ అత్యాధునిక ఇంటర్‌వెన్షన్ చికిత్సలో.. కేవలం ఇంజక్షన్లు మాత్రమే వాడతామని.. సర్జరీలు ఉండవని తెలిపారు.

దీర్ఘకాలంగా సతాయిస్తున్న మొండి నొప్పులకు ఈ ఇంటర్‌వెన్షన్ ప్రొసీడర్స్ వైద్య విధానం ఎంతో ఉపయోగ పడుతుందని గాంధీ వైద్యులు వెల్లడించారు. ఇదే చికిత్సకు ప్రైవేటు ఆస్పత్రుల్లో వేల రూపాయలు వసూలు చేస్తారని.. కానీ గాంధీ ఆస్పత్రిలో మాత్రం ఈ వైద్య విధానాన్ని ఉచితంగా అందించనున్నట్లు ప్రకటించారు. గాంధీ ఆస్పత్రిలో అందుబాటులోకి తెచ్చిన పెయిన్ క్లినిక్ సేవలు.. గాంధీ ఓపీ విభాగంలో సోమవారం నుంచి శనివారం వరకు పెయిన్ క్లినిక్ అందుబాటులో ఉంటుందన్నారు. దీనిపై పేదలు, సామాన్యులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## హైదరాబాద్ నుంచి 'వన్ డే'లో తిరుపతి టూర్..

తిరుమల: శ్రీవారి భక్తులకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్త తెలిపింది. హైదరాబాద్ నుండి ఒక్కరోజులోనే తిరుమలకు వెళ్లి స్వామివారిని దర్శించుకుని తిరిగి వచ్చేందుకు ప్రత్యేక ప్యాకేజీని అందుబాటులోకి తెచ్చింది. ఉదయం 7 గంటలకు బయలుదేరి, దర్శనం అనంతరం రాత్రి 8 గంటలకు తిరిగి చేరుకునేలా రూపొందించారు. ఈ ప్యాకేజీ ధర రూ.12,499 కాగా, రెండు రోజుల ప్యాకేజీ కూడా అందుబాటులో ఉంది. మరిన్ని వివరాల కోసం తెలంగాణ టూరిజం వెబ్‌సైట్‌ను సందర్శించవచ్చు.

తిరుమల శ్రీవారి భక్తులకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్త చెప్పింది. ఒక్క రోజులోనే తిరుమల వెళ్లి స్వామి వారిని దర్శించుకుని.. తిరిగి వచ్చేందుకు ప్రత్యేక ప్యాకేజీని అందుబాటులోకి తెచ్చింది. సాధారణంగా తిరుమల శ్రీవారిని దర్శించుకుని తిరుగు ప్రయాణం కావాలంటే ఎంత లేదన్నా రెండు రోజుల సమయం పడుతుంది. విమానంలో వెళ్తే తిరుమలకు త్వరగా చేరుకోవచ్చు. కానీ అక్కడ భక్తుల రద్దీని బట్టీ దర్శనానికి పట్టే సమయం ఆధారపడి ఉంటుంది.

ప్రస్తుతం వేసవి సెలవుల నేపథ్యంలో పెద్ద సంఖ్యలో భక్తులు తిరుమలకు వెళ్తున్నారు. క్యూ కాంప్లెక్స్‌లు అన్నీ భక్తులతో కిటకిటలాడుతున్నాయి. దర్శనానికి ఏకంగా 20 గంటల సమయం పడుతుందంటే.. భక్తుల రద్దీ ఏ రేంజ్‌లో ఉందో అర్థం చేసుకోవచ్చు. ఈక్రమంలో తాజాగా తెలంగాణ ప్రభుత్వం.. శ్రీవారి దర్శనానికి వెళ్లాలనుకునే భక్తులకు శుభవార్త చెప్పింది. ఒక్కరోజులోనే తిరమల వెళ్లి దర్శనం చేసుకుని.. తిరుగు ప్రయాణం అయ్యేలా ఓ టూర్ ప్యాకేజీని తీసుకువచ్చింది.

తెలంగాణలోని శ్రీవారి భక్తులకు రాష్ట్ర పర్యాటక శాఖ శుభవార్త చెప్పింది. ఒక్కరోజులోనే తిరుమల వెళ్లి.. స్వామి వారిని దర్శించుకుని తిరిగి వచ్చేలా ఓ టూరేజ్ ప్యాకేజీని అందుబా టులోకి తెచ్చింది. దీనిలో భాగంగా ఉదయం 7 గంటలకు హైదరాబాద్ నుంచి బయలు దేరితే.. తిరుమల వెళ్లి స్వామి వారిని దర్శనం చేసుకుని.. సాయంత్రం 8 గంటల వరకు తిరిగి ఇంటికి చేరుకునేలా దీన్ని రూపొందించింది. అయితే ఈ టూర్ ప్యాకేజీ ధరలు కాస్త భారీగానే ఉన్నాయి. ఒక్కరికి రూ.12,499లు చెల్లించాలి. దీనితో పాటుగా తెలంగాణ టూరిజం శాఖ మరో రెండు రోజుల టూర్ ప్యాకేజీలను కూడా అందుబాటులోకి తీసుకువచ్చింది. దీని ధర రూ.15,499గా నిర్ణయించింది. ఇందుకు సంబంధించిన పూర్తి వివరాల కోసం www.tourism.telangana.gob.in వెబ్‌సైట్‌కు వెళ్లి తెలుసుకోవచ్చు

**ఉదయం 6.55 గంటలకు విమానం ఎక్కితే.. 8 గంటలవరకు రేణిగుంటలో దిగుతాము. అక్కడ నుంచి కారులో తిరుపతి హెూటల్‌కు తీసుకెళ్తారు.**

**అక్కడకు వెళ్లి ఫ్రెషప్ అయిన తర్వాత.. కారులో తిరుమలకి తీసుకెళ్తారు. మధ్యాహ్నం 1 గంటలోపు తిరుమల శ్రీవారి దర్శనం పూర్తి చేసుకుని.. తిరిగి తిరుపతికి చేరుకుంటారు హెటల్‌కు వచ్చి గంటసేపు రెస్ట్ తీసుకోవచ్చు**

**తర్వాత తిరుచానూర్‌లో పద్మావతి అమ్మవారిని దర్శించుకోవచ్చు ఆతర్వాత అటు నుంచి విమానాశ్రయం తీసుకెళ్తారు. సాయంత్రం 6.35 గంటలకు రేణిగుంట విమానాశ్రయం నుంచి ఫ్లయిట్ బయలుదేరుతుంది**

**హైదరాబాద్ వచ్చే సరికి రాత్రి 7.45 గంటలకు దిగుతారు ఇక తిరుపతి వన్ డే ఫ్లయిట్ టూర్ ప్యాకేజీ ధర ఒక్కొక్కరికి రూ.12,499లుగా నిర్ణయించారు.**

**ఈప్యాకేజీలో ఫ్లైట్ టికెట్, కారు ట్రావెల్ ఛార్జెస్,రెండు చోట్ల ప్రత్యేక దర్శనాలకు అవకాశం ఉంది.**

## ఏకంగా లేడీ ఎస్సై మీదే దాడి



ఖమ్మం: జిల్లా కల్లూరులో శుక్రవారం రాత్రి సంచలన ఘటన చోటుచేసుకుంది. కల్లూరు ఎన్ఎస్‌పీ సెంటర్ వద్ద హెూటల్ సిబ్బందితో గొడవపడుతున్న రాయల రాము అనే వ్యక్తిని వారించేందుకు వెళ్లిన ఎస్సై హరితపై దాడి జరిగింది. రాము, అతని అనుచరులు ఎస్సైతో వాగ్వాదానికి దిగి, ఆమెను నెట్టేశారు. పోలీసులు రాముతో పాటు ఆరుగురిని అదుపులోకి తీసుకుని పెనుబల్లి పోలీస్ స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేశారు. ఈ ఘటన కల్లూరులో కలకలం రేపింది. ఖమ్మంలో సంచలన ఘటన వెలుగు చూసింది. విధి నిర్వహణలో ఉన్న లేడీ ఎస్సై మీద దాడి చేశాడో వ్యక్తి. ఇప్పుడీ సంఘటన సంచలనంగా మారింది. ఖమ్మం జిల్లా, కల్లూరు పట్టణంలో శుక్రవారం రాత్రి ఈ సంఘటన చోటు చేసుకుంది. విధి నిర్వహణలో ఉన్న ఓ మహిళా ఎస్ఐ పై ఓ వ్యక్తి దాడికి పాల్పడ్డ ఘటన శుక్రవారం రాత్రి ఖమ్మం జిల్లా కల్లూరు పట్టణంలో చోటుచేసుకుంది.

తల్లాడ మండలానికి చెందిన రాయల రాము అనే ఒక వ్యక్తి.. శుక్రవారం రాత్రి.. కల్లూరు ఎన్ఎస్‌పీ సెంటర్లో ఉన్న ఓ హెూటల్ వద్దకు వెళ్లి.. సిబ్బందితో గొడవపడ్డాడు. అది కాస్త ముదరడంతో.. పరస్పరం ఒకరిపై ఒకరు దాడి చేసుకున్నారు. చుట్టు పక్కల ఉండే వారు గొడవ ఆపడానికి ప్రయత్నించినా వారు శాంతించలేదు. రాము అంతటితో ఆగక.. తల్లాడలో ఉన్న తన స్నేహితులకు ఫోన్ చేసి పిలిపించాడు. వారంతా కలిసి హెూటల్‌పై దాడికి పాల్పడంతో.. హెూటల్ యజమాని.. వెంటనే కల్లూరు పోలీసులకు కాల్ చేశాడు. విషయం తెలుసుకున్న కల్లూరు ఎస్ఐ హరిత.. సిబ్బందితో కలిసి సంఘటనా స్థలానికి చేరుకున్నారు. అప్పటికీ కూడా గొడవ ఇంకా సద్దుమణగలేదు. పరిస్థితి గమనించిన ఎస్ఐ హరిత.. వారికి నచ్చజెప్పేందుకు ప్రయత్నించారు. ఈ క్రమంలో రాము.. మహిళా ఎస్ఐ అయిన హరిత పట్ల అనుచితంగా ప్రవర్తించా డు. ఆమెపై దాడి చేసే ప్రయత్నం చేశాడు. మహిళా అని కూడా చూడకుండా.. ఆమె మీద చేయి వేశాడు. భుజాన్ని పట్టుకుని బలంగా వెనక్కి తోశాడు. దీంతో ఒక్కసారిగా ఆ ప్రాంతం ఉద్రిక్తంగా మారింది. కల్లూరు పోలీసులు.. రాము, అతడి అనుచరులు ఆరుగురుని అదుపులోకి తీసుకుని.. పెనుబల్లి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అయితే ఇక్కడ ఒక ఆశ్చర్యకరమైన అంశం ప్రచారంలోకి వచ్చింది. లేడీ ఎస్ఐ మీద దాడి చేసిన రాము స్థానిక కాంగ్రెస్ నాయకుడు అని ప్రచారం జరుగుతోంది. ఇక ఈ సంఘటనపై పెద్ద ఎత్తున విమర్శలు వస్తున్నాయి. మహిళా ఎస్ఐ మీద ఇలా దాడి చేయడం ఏంటని ప్రశ్నిస్తున్నారు. మహిళా ఎస్ఐ మీద ఇంద దౌర్జన్యానికి పాల్పడిన వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. మరి ఈ సంఘటనపై ఉన్నతాధికారులు ఎలా స్పందిస్తారో చూడాలి అంటున్నారు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది.

## హనీమూన్ వెళ్తూ.. వాటర్ బాటిల్ కోసం దిగి.. అనంత లోకాలకు..

సికింద్రాబాద్: పెళ్లైన మూడు నెలలకే ఉరగొండ సాయి అనే యువకుడు హనీమూన్‌కు వెళ్తూ రైలు ప్రమాదంలో మరణించాడు. గోవాకు వెళ్లేందుకు సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌కు వచ్చిన సాయి, నీళ్ల బాటిల్ కోసం దిగి తిరిగి ఎక్కే ప్రయత్నంలో కాలు జారి పట్టాలపై పడ్డాడు. తీవ్ర గాయాలపాలైన అతడు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈ ఘటన అతని కుటుంబంలో విషాదం నింపింది. దీనిపై కేసు నమోదు చేసిన పోలీసులు.. దర్యాప్తు ప్రారంభించారు. కోటి ఆశలతో వైవాహిక బంధంలోకి అడుగుపెట్టిన ఆ యువకుడి జీవితం అర్ధాంతరంగా ముగిసింది. నిండు నూరేళ్లు భార్యాబిడ్డలతో కలిసి బతకాలని ఆశించిన వ్యక్తి.. అనుకోని విధంగా ప్రాణాలు కోల్పోయి విగతజీవిగా మారాడు. పాపం పెళ్లై మూడు నెలలే అవుతోంది. కానీ ఇంతలోనే తరలిరాని లోకాలకు పయనం అయ్యాడు. హనీమూన్‌కి వెళ్లి భార్యతో సరదగా గడుపుదామని భావించిన వ్యక్తి.. రైల్వే స్టేషన్‌లోనే ప్రాణాలు విడిచాడు. కడదాక తోడుగా ఉంటానని ప్రమాణం చేసిన భర్త.. అర్ధాంతరంగా తనువు చాలించడంతో.. నవ వధువు గుండెలవిసేలా ఏడుస్తోంది. ఆమె చూసిన ప్రతి ఒక్కరు పాపం.. ఎంత కష్టం వచ్చింది అనుకుంటున్నారు. మరి ఇంతకు ఏం జరిగిందంటే.. హనీమూన్‌కు వెళ్లి సంతోషంగా గడపాలని భావించిన నవ దంపతుల ప్రయాణం



తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. గోవా బయలుదేరిన దంపతుల్లో.. వరుడు ప్రమాదవశాత్తు రైలు పట్టాల మీద పడి ప్రాణాలు కోల్పోయాడు. ఈ ఘటన సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌లో చోటు చేసుకుంది. సికింద్రాబాద్ జీఆర్‌పీ పోలీసులు వెల్లడించిన వివరాలు ఇలా ఉన్నాయి. వరంగల్ పట్టణానికి చెందిన ఉరగొండ సాయి(28) అనే వ్యక్తి.. స్థానికంగా ఉన్న గిఫ్ట్ ఆర్టికల్స్ తయారు చేసే కంపెనీలో పని చేస్తుండేవాడు. అతడికి మూడు నెలల క్రితం పెళ్లైంది. ఇక తాజాగా సాయి.. హనీమూన్‌కు గోవా వెళ్లాలని నిర్ణయించుకు న్నాడు. రైలు టికెట్లు కూడా బుక్ చేసుకున్నాడు.

శుక్రవారం నాడు వారి ప్రయాణం. దీంతో ఆరోజు ఉదయమే సాయి తన భార్య, బావమరిది, మరి కొందరు స్నేహితులతో కలిసి సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌కు వెళ్లాడు. అప్పటికే రైలు ప్లాట్‌ఫామ్ మీదకు వచ్చి ఉంది. దీంతో సాయి, అతడితో పాటుగా ఉన్న వారంతా వెళ్లి రైలు ఎక్కారు. అయితే ట్రైన్ కదలడానికి మరికొంత సమయం ఉండటంతో.. నీళ్ల బాటిల్ కొనడం కోసం సాయి కిందకు దిగాడు. .

ఈలోపు రైలు బయలుదేరింది. సాయి కిందే ఉండటంతో.. రైలులో ఉన్న అతడి స్నేహితులు చైన్ లాగి ట్రైన్ ఆపారు. రైలు ఆగడంతో.. ఆర్పీఎఫ్ పోలీసులు సాయి స్నేహితులు ఉన్న బోగిలోకి వెళ్లి.. చైన్ ఎందుకు లాగారని ప్రశ్నించారు. వారు విషయం చెప్పినప్పటికీ.. పోలీసులు వారిని బోగి నుంచి ప్లాట్‌ఫామ్ మీదకు తీసుకువచ్చారు. ఈ విషయం తెలియని సాయి రైలు ఎక్కాడు. అయితే స్నేహితులు లేకపోవడంతో.. వారిని పోలీసులు తీసుకువెళ్లారు అని తెలుసుకుని.. వారి దగ్గరకు వెళ్లాడు. పోలీసుల దగ్గరకు వెళ్లి తన ఫ్రెండ్స్‌ని వదిలిపెట్ట మని.. చైన్ లాగినందుకు ఫైన్ చెల్లిస్తామని రిక్వెస్ట్ చేశాడు సాయి. రైలు వెళ్లిపోతుంది వదిలిపెట్టమని పోలీసులను వేడుకున్నాడు. కానీ వారు అందుకు అంగీకరిం చలేదు. ఇంతలో ట్రైన్ కదలడంతో.. అప్పటికే దానిలో సాయి భార్య, బావమరిది ఉండటంతో.. వారి కోసం రైలు ఎక్కేందుకు ప్రయత్నించాడు. వేగంగా వెళున్నట్రైన్ ఎక్కుదామని ప్రయత్నించగా కాలు జారి.. రైల్వే ప్లాట్‌ఫాం, పట్టాలకు మధ్యలో పడిపోయాడు. దీంతో తీవ్రంగా గాయపడ్డాడు. ఇది గమనించి వెంటనే అతడిని చికిత్స కోసం సమీపంలోని ప్రైవేటు ఆస్పత్రికి తరలించాడు. అక్కడ చికిత్స పొందుతూ.. సాయి చనిపోయాడు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. సాయి మృతితో అతడి కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది.

## హైడ్రా చేసిన ఆ పనికి వేలాది కుటుంబాలకు రిలీఫ్..



హైదరాబాద్: రసూల్‌పుర నాలాలో 150 మీటర్ల పొడవునా ఉన్న ఆక్రమణలను హైడ్రా అధికారులు కూల్చివేశారు. పాత ఆనంద్ థియేటర్ వద్ద 18 మీటర్ల వెడల్పు ఉన్న నాలా, పాట్నీ ప్రాపర్టీస్ వద్ద 5 మీటర్లకు తగ్గిపోవడం వల్ల స్వల్ప వర్షాలకే వేలాది కుటుంబాలు వరదలతో ఇబ్బంది పడుతున్నాయి. ఈ నిర్మాణాల తొలగింపుతో వరదల నుంచి వేలాది కుటుంబాలకు ఊరట లభించనుంది. కూల్చివేతల అనంతరం రిటైనింగ్ వాల్ నిర్మాణం చేపడతామని కంటోన్మెంట్ సీఈఓ హామీ ఇచ్చారు. నాలాలో పేరుకుపోయిన మట్టిని తొలగించి, నీటి ప్రవాహాన్ని అడ్డు కుంటున్న వాణిజ్య భవనాలను తొలగించేందుకు కూడా చర్యలు తీసుకోనున్నారు.

## ఓయో రూంలో భర్త.. ఎంట్రీ ఇచ్చిన భార్య..

మహబూబాబాద్ జిల్లాలో ఒక ఓయో రూమ్‌లో వ్యక్తి, మరొక మహిళతో అనైతిక సంబంధం కొనసాగిస్తుండగా అతని భార్య కుటుంబంతో దాడి చేసింది. ఈ వ్యక్తులు ఒక ప్రధాన పార్టీకి చెందిన మాజీ కౌన్సిలర్, పట్టణ కార్యదర్శిగా తెలుస్తోంది. గతంలోనూ ఇలాంటి వ్యవహారం నడిపిస్తుండగా.. హెచ్చరించినట్లు అతడి భార్య చెప్పుకొచ్చింది. అయినా.. వారి తీరు మారకపోవడంతో భార్య పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఓయో రూమ్‌లు అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా మారుతున్నాయని.. కఠిన నిబంధనలు అమలు చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో చోటుచేసుకున్న ఒక ఘటన స్థానికంగా తీవ్ర చర్చనీయాంశమైంది. ఒక ఓయో రూమ్‌లో ఓ వ్యక్తి తన భార్యతో కాకుండా.. మరో మహిళతో అనైతిక సంబంధం కొనసాగిస్తుండగా.. అతని భార్య కుటుంబ సభ్యులతో కలిసి దాడి చేసింది. మహబూబాబాద్ మున్సిపాలిటీకి చెందిన ఓ ప్రధాన రాజకీయ పార్టీకి చెందిన మాజీ కౌన్సిలర్, అదే పార్టీకి చెందిన పట్టణ ప్రధాన కార్యదర్శి (మాజీ కౌన్సిలర్ భర్త)ల మధ్య ఈ వ్యవహారం జరిగినట్లు తెలుస్తోంది. వారిద్దరూ రహస్యంగా గడుపుతుండగా, ఈ విషయం తెలుసుకున్న అతడి భార్య, బంధువులతో కలిసి ఓయో రూమ్ వద్దకు చేరుకొని తలుపులు పగలగొట్టి లోపలికి ప్రవేశించారు. అనంతరం వారిద్దరికీ దేహశుద్ధి చేసినట్లు సమాచారం.

ఈ సంఘటన అనంతరం.. భార్య డయల్ 100కు, జిల్లా ఎస్పీకి జరిగిన విషయాన్ని తెలియజేసింది. వెంటనే పట్టణ పోలీసులు ఆ ఓయో రూమ్ వద్దకు చేరుకున్నారు. ఈ విషయంపై బాధితురాలి భార్య మాట్లాడుతూ, గతంలోనూ ఒకసారి తన భర్తను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకొని, అనుచిత సంబంధాన్ని వదిలేయమని గట్టిగా మందలించి విడిచిపెట్టానని, అయినా అతను తన పద్ధతి మార్చుకోలేదని ఆవేదన వ్యక్తం చేసింది. నిబంధనలకు విరుద్ధంగా ఇలాంటి ప్రవర్తనను కొనసాగించడం తోనే, ఈసారి ఓయో రూమ్‌లో పట్టుకొని వారికి తగిన బుద్ధి చెప్పాల్సి వచ్చిందని వివరించింది. వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆమె పోలీసులను అభ్యర్థించింది. దేహశుద్ధికి గురైన మహిళ మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని భరోసా కేంద్రంలో సపోర్ట్ పర్సన్‌గా విధులు నిర్వహిస్తుండటం గమనార్హం. ఈమె షీ టీమ్ విభాగానికి చెందిన ద్విచక్ర వాహనాన్ని ఉపయోగిస్తున్నట్లు, అదే వాహనంపై ఓయో రూమ్ వద్దకు చేరుకోవడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. భరోసా కేంద్రం అనేది మహిళలకు, చిన్నారులకు రక్షణ, సహాయం అందించే ఒక కీలకమైన ప్రభుత్వ విభాగం. అలాంటి స్థానంలో పనిచేస్తున్న వ్యక్తి ఇలాంటి అనైతిక సంబంధంలో భాగం కావడం విస్మయానికి గురిచేస్తుంది.

ఓయో రూమ్‌లు అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా మారాయని చాలా కాలంగా విమర్శలున్నాయి. ఇటీవల ఓయో యాజమాన్యం తమ ప్రవేశాలకు కఠిన నిబంధ్‌నలను అమలు చేస్తున్నామని ప్రకటించిన ప్పటికీ.. ఇలాంటి ఘటనలు జరుగుతూనే ఉండటం పట్టణ ప్రజల్లో ఆందోళనను పెంచుతోంది. ఉన్నతాధికారులు స్పందించి.. ఓయో రూమ్‌లు, లాడ్జీలలో ప్రవేశానికి, వాటి కార్యకలాపాల పర్యవేక్షణకు మరింత కఠిన నియమాలను తీసుకురావాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఇది కేవలం మహబూబాబాద్‌కే కాకుండా.. రాష్ట్రవ్యాప్తంగా ఇలాంటి వివాదాలు చోటుచేసుకోకుండా నివారించడానికి అవసరం. ప్రజల భద్రత, నైతిక విలువల పరిరక్షణకు కట్టుబడి ఉన్నామని ప్రభుత్వాలు ఆచరణలో చూపాలి.

## సాఫ్ట్‌వేర్ ఉద్యోగుల దుర్మరణం

మేడ్చల్ మల్కాజిగిరి: జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఏదులాబాద్ సమీపంలో జరిగిన ఈ దుర్ఘటనలో ఇద్దరు సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు మృతి చెందారు. మరో ఇద్దరు గాయపడ్డారు. వీకెండ్ కావడంతో ఫామ్ హౌస్‌లో విందు ఏర్పాటు చేసుకున్నారు. అర్ధరాత్రి వరకూ మద్యం సేవించి, రాత్రి ఒంటి గంట సమయంలో భోజనం కోసం వెళ్లి తిరిగి వస్తుండగా.. కారు అదుపుతప్పి విద్యుత్ స్తంభాన్ని ఢీకొనడంతో ఈ విషాదం చోటుచేసుకుంది.

సాఫ్ట్‌వేర్ ఉద్యోగుల వీకెండ్ పార్టీ విషాదంగా మారింది. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఘట్కేసర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఇద్దరు సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు దుర్మరణం పాలయ్యారు. ఈ ప్రమాదంలో మరో ఇద్దరు గాయపడ్డారు. వీరు ప్రయాణిస్తున్న కారు అర్ధరాత్రి అదుపుతప్పి రోడ్డు పక్కన విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టింది. ఫామ్ హౌస్‌లో అర్ధరాత్రి వరకూ మద్యం తాగుతూ పార్టీ చేసుకొని.. అర్ధరాత్రి ఒంటి గంట సమయంలో బిర్యానీ కోసం కారులో బయటికి రావడంతో ఈ ప్రమాదం జరిగినట్లు పోలీసులు తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..

హయత్ నగర్ పరిధిలోని కుంట్లూరుకి చెందిన భార్గవ్ యాదవ్, సైనిక్‌పురికి చెందిన వర్షిత్, ఓల్డ్ అల్వాల్‌కు చెందిన ప్రవీణ్, విశాఖపట్టణానికి చెందిన దినేష్.. హైదరాబాద్‌లోని అసెంచర్ సాఫ్ట్‌వేర్ సంస్థలో ఉద్యోగులుగా పనిచేస్తున్నారు. వీకెండ్ కావడంతో శుక్రవారం (జూన్ 6) రాత్రి ఏదులాబాద్ లోని విహారి ఫామ్ హౌస్‌లో విందు ఏర్పాటు చేసుకున్నారు. అర్ధరాత్రి వరకు మద్యం సేవించి అక్కడి నుంచి డిన్నర్ కోసం హెూటల్ వెతుక్కుంటూ వెళ్లారు. డిన్నర్ చేసిన అనంతరం తమ కారులో తిరిగి ఫామ్ హౌస్‌కు బయల్దేరారు. రాత్రి 2 గంటల సమయంలో ఏదులాబాద్ సమీపంలో వారు ప్రయాణిస్తున్న కారు విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టింది. ప్రమాద సమయంలో కారు అతివేగంగా ఉన్నట్లు తెలుస్తోంది. ప్రమాదం దాటికి భార్గవ్ యాదవ్, వర్షిత్.. కారులో నుంచి ఎగిరి రోడ్డు మీద పడ్డారు. తలకు బలమైన గాయాలు కావడంతో వారిద్దరూ అక్కడికక్కడే మృతి చెందారు. డ్రైవింగ్ చేస్తున్న ప్రవీణ్ తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు అతడిని చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. దినేష్ మాత్రం ఈ ప్రమాదం నుంచి స్వల్ప గాయాలతో బయటపడ్డాడు.

స్థానికులు అందించిన సమాచారం మేరకు ఘట్‌కేసర్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని సహాయక చర్యలు ప్రారంభించారు. ఘటనపై కేసు నమోదు చేశారు. మృతదేహాలను గాంధీ ఆస్పత్రి మార్చురీకి తరలించారు. యువకుల తల్లిదండ్రులకు ఫోన్ చేసి సమాచారం అందించారు.

Edited, Printed, Published and Owned by MALLE NAGI REDDY Printed at LAXMI PUBLICATIONS H.No. 28-891/9, Journalist Colony, Chinthapally X Road, Miryalagda, Dist: Nalgonda-508207, Telangana.and Published at H.no.. 28 - 891/9, Chinthapally Bypass X Road, Miryalagda, Dist: Nalgonda-508207, Telangana."Editor: MALLE NAGI REDDY. RNI NO. TELTEL/2022/83470. Cell: 9666924232. gmail Id: manasakshi.in@gmail.com.